# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్




## వచ్చే మూడు దశాబ్దాలూ వెక్టర్ డేటాబేస్ లదే

### -గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న మాజీ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాబోయే మూడు దశాబ్దాలు వెక్టర్ డేటాబేస్ లకు చెందుతాయని, అభివృద్ధి చెందుతున్న డేటా ప్రపంచంలో అందుకు అనుగుణంగా ఉండటానికి గణితంపై పట్టు సాధించాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో డేటా సైన్స్ పాత్ర' అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ప్రొఫెసర్ రావు సైన్స్ యొక్క సారాంశం, గణితం యొక్క పాత్ర, డేటా ఆధారిత సమస్య పరిష్కారానికి పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి ఆలోచింపజేసి విద్యార్థులను ప్రేరేపించారు. 'అవసరం ఆవిష్కరణకు తల్లి' అని చెబుతూ, ట్రాఫిక్ అంచనాలు, మౌలిక సదుపాయాల ప్రణాళిక, నిర్ణయం తీసుకోవడం వంటి సంక్లిష్ట సవాళ్లను గణిత మోడలింగ్, డేటా సైన్స్ ఎలా పరిష్కరించగలవో ఆయన వివరించారు. శాస్త్రీయ నమూనాల పరిణామం, అంతర్ విభాగ నైపుణ్యాల ప్రాముఖ్యత, డేటా విశ్లేషణలో గణిత కఠినత యొక్క ఆవశ్యకత గురించి ప్రొఫెసర్ రావు చర్చించారు. డేటా శాస్త్రవేత్తలకు అవసరమైన నైపుణ్యాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఓపెన్-మైండెడ్ నెస్, మోడలింగ్, కమ్యూనికేషన్, విజువలైజేషన్, ఆప్టిమైజేషన్ పద్ధతుల విలువను వివరించారు. వాస్తవ ప్రపంచ సవాళ్లు, విశ్లేషణాత్మక పరిష్కారాల మధ్య వారధిగా గణిత నమూనా తయారీ యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ రావు నొక్కి చెప్పారు. పరిశోధనా ఫలితాలలో ధ్రువీకరణ, స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, రాబోయే మూడు దశాబ్దాలు వెక్టర్ డేటాబేస్ లదే అని పునరుద్ఘాటించారు. ఎం.ఎస్సీ డేటా సైన్స్ విద్యార్థులు చిన్న పరిశోధన ప్రాజెక్టులను చేపట్టాలని, ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అవకాశాలను గుర్తించడానికి భారతదేశం యొక్క విజన్ డాక్యుమెంటు 2047ను అధ్యయనం చేయాలని ఆయన ప్రోత్సహించారు.తొలుత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి అతిథిని స్వాగతించగా, ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, డాక్టర్ జాదవ్ గణేష్ ప్రొఫెసర్ రాఘవేంద్రరావును సత్కరించారు.

## కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుండి "కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్ఎ ప్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్" అంశంపై చేసిన పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు డాక్టరేట్ బిరుదు లభించింది. ఈ పరిశోధన ప్రొఫెసర్ వై. పార్థసారథి పర్యవేక్షణలో పూర్తయింది. సామాజిక న్యాయ సాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశంలో ఎదిగిన శేఖర్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాలకు ఇన్‌చార్జ్‌గా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సేవలందిస్తున్నారు. సూర్యాపేట జిల్లా యర్కారం గ్రామానికి చెందిన శేఖర్ చిన్నతనే కూలీ కుటుంబం నుండి విద్యను ఆయుధంగా చేసుకొని ఉన్నత విద్యలో మెరుగైన స్థాయికి ఎదిగారు.




ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి నాయకుడిగా చురుకుగా పాల్గొని, అతరువాత పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రతిభ చాటారు. డాక్టరేట్ బిరుదు అందుకున్న అనంతరం ఆయనకు స్ఫూర్తి నిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనలో తోడ్పడిన ప్రొఫెసర్ వై.పార్థసారథికి, విభాగాధ్యాపకులకు ధన్యవాదాలు చెప్పారు. ఉన్నత విద్యలో విజయాన్ని సాధించిన శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## ప్రజల విశ్వాసం గెలుచుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ

### -కొండాపూర్ డివిజన్

### శ్రీరామ్ నగర్ వాసులు టిఆర్ పిలో భారీ చేరికలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ఆదేశాలతో శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు బండారి విజయలక్ష్మి, పొనుగోటి సందీప్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ ఏ-బ్లాక్ వాసులైన మహిళలు, పురుషులు కలిసి సుమారు 69 మంది మంగళవారం సాయంత్రం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అధ్యక్షులు రమేష్ యాదవ్. ఈ సందర్భంగా నూతన సభ్యులకు కండువాలు కప్పి తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాన నాయకులు మాట్లాడుతూ.. ప్రజల మనసులు గెలుచుకునే రాజకీయ పథకం, ప్రజా సంక్షేమం పట్ల కట్టుబాటుతో టీఆర్‌పీ పార్టీ వేగంగా విస్తరిస్తోంది. శేరిలింగంపల్లి ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, సమాన హక్కులు కోరుకుంటున్నారు. ప్రజాశక్తి ముందు ఎవ్వరూ నిలవలేరు అని పేర్కొన్నారు. అలాగే పార్టీ విస్తరణలో ప్రతి డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటమే టీఆర్‌పీ సూత్రాల పట్ల విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. కొత్తగా చేరిన సభ్యులు ప్రజా సేవ కోసం కృషి చేస్తామని, పార్టీ ఆదేశాలను నిబద్ధతతో పాటిస్తామని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలను సక్రమంగా పరిష్కరించేందు కు శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు టిఆర్పి పార్టీ సిద్ధంగా ఉందని ముఖ్య నాయకులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ పి లో చేరిన ప్రముఖులు, వై.రాజు, కొమరయ్య, బిక్షపతి, ఆటో కుమార్, కంపాటి, రాము, పార్వతమ్మ, కౌసల్య, శివకుమార్, కోమురయ్య, శ్రీరాములు, బ్యాంకు రాజయ్య, ఎస్.శ్రీని, పి. కాంబారం, డి.కాసమ్మ, వై. రాజయ్య, లత, రామకృష్ణ, పాపారావు, రంగాబాబు, బేబీ, తిరుపతి, బాల చందరయ్య, శ్రీకాంత్, రామ్ చరణ్, శ్రీను, వెంకన్న, వి.బి.కుమార్, బిక్షపతి జి, సుబ్బయ్య, మంజుల, దేవిక, ఉమ, పి.శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, ఎస్.ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా స్పష్టీకరణ, రాయదుర్గం పోలీసులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మణికొండలో కుటుంబ వివాదానికి సంబంధించి రాయదుర్గం పోలీసులు స్పష్టీకరణ ఇచ్చారు. 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న దంపతులు గత ఏడాది నుండి వ్యక్తిగత కారణాలతో విడిగా నివసిస్తున్నారు. గత నెల 25న మణికొండ పంచవటీ కాలనీలోని ఆస్తి విషయంలో ఇరువురి కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఇరుపక్షాలు రాయదుర్గం పోలీసులను సంప్రదించి పరస్పరం ఆరోపణలు, ప్రతిఆరోపణ లతో ఫిర్యాదులు ఇచ్చారు. పోలీసులు రెండు ఫిర్యాదులను స్వీకరించి, నిష్పక్షపాత విచారణ కొనసాగిస్తున్నారు. విచారణ ఫలితాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొన్ని మీడియా రిపోర్టులలో ప్రస్తావన వచ్చినట్లుగా కాల్పుల ఘటన ఏదీ చోటుచేసుకోలేదని, అలాంటి ఆధారాలు ఏవీ లభించలేదని రాయదుర్గం పోలీసులు స్పష్టం చేశారు. ఎవరైనా నమ్మదగిన ఆధారాలు సమర్పిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్య వైఖరి

### -ఆవేదన వ్యక్తం చేస్తున్న రోగులు



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ ఆఫీసర్ కోమల, స్టాఫ్ నర్స్ జయంతి, మమత రోగులను పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. జ్వరంతో లేదా ఇతర వ్యాధులతో వచ్చే రోగులను పరిశీలించ కుండానే దూరంగా ఉండండి అని అంటున్నారని, రోగుల పరిస్థితిని పట్టించుకోవడం లేదని బాధితులు తెలిపారు. ఆస్పత్రిలో తాగునీరు, బాత్రూములు, లైటింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల రాత్రివేళ రోగులు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతేకాక, ఆస్పత్రి ప్రాంగణంలో పాములు సంచరిస్తున్నాయ ని, సిబ్బంది కూడా భయంతో విధులు నిర్వర్తించడంలో ఇబ్బంది పడుతున్నారని సమాచారం. రోగులు ప్రశ్నిస్తే బడ్జెట్ రాలేదు అనే సమాధానమే ఇస్తున్నారని ఆరోపించారు. రోగులు జిల్లా కలెక్టర్ ని కోరుతూ, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎగురబోయేది

### -బిఆర్ఎస్ జెండానే మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. బుధవారం షేక్‌పేట్ డివిజన్ వెటర్నరీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే ఎల్లారెడ్డి సురేందర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయారు. 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు ప్రశ్నించి వెనక్కి పంపిస్తున్నారు. అడుగడుగు నా ప్రజలు హరతులతో బిఆర్ఎస్ అభ్యర్థిని ఆహ్వానిస్తున్నారు. ఈసారి జూబ్లీహిల్స్‌లో ఎగుర బోయేది బిఆర్ఎస్ జెండానే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వండి సీఎం రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ ను గెలిపించండి



హైదరాబాద్ నవంబర్ 5 (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహిమత్ నగర్ లోని శ్రీరామ్ నగర్ చౌరస్తా లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించిన సీఎంరేవంత్ రెడ్డి ఈ



కార్యక్రమనికి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ..కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి .. అజ్జరోద్దీన్ ..పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్.. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఎం ఎల్ సి బల్మూరి వెంకట్ సీఎన్ రెడ్డి ఏఐఎంఐఎంరాష్ట్ర నాయకులు.. ఎమ్మెల్సీలు.. ఎన్ ఎస్ యు ఐనాయకులు..వివిధ కార్పొరేషన్ చైర్మన్లు..స్థానిక నాయకులు..కార్యకర్తలు.. ప్రజలు పాల్గొన్నారు..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేస్తున్నటువంటి ఏఐఎంఐఎం.. సిపిఐ సిపిఎం.. మాదిగ దండోరా.. ఇతర కుల సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ..పేద బీద మైనార్టీ ల గొంతుక కాంగ్రెస్ పార్టీ అని ఎల్లప్పుడు వారి సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సిదాంతమే బీద ప్రజల సౌకర్యం అని అన్నారు..ఇదే హైదరాబాదులో వారానికి ఒకసారి మంచి నీళ్లు వస్తే ఆడవాళ్లు రోడ్లు ఎక్కేవారని 2003-04 లో మంచి నీళ్ల కోసం పి జె ఆర్ పోరాటం చేసి ప్రజలకు నీళ్లను అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కదా అన్నారు..ఆనాడు పల్లెను వదిలి బతుకు దేరువుకు పట్నం వస్తే లక్షలది మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ లోన ఉన్న పీజేఆర్ ది అని అన్నారు..ఆస్థి లో వాటా ఇవ్వాల్సివాస్తదని సొంత చెల్లెని మేడ పట్టి గేటసిన దూరంర్గుడు కేటీఆర్అని అన్నారు..బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు..మన ప్రభుత్వం వచ్చాక 14.159 రేషన్ కార్డు లు ఒక్క జూబ్లీహిల్స్ లోనే ఇవ్వండం జరిగింది.. అలాగే 200 యూనిట్ల కరెంటు.. సన్న బియ్యం.. ఫ్రీ బస్సు ఇచ్చి.. ప్రజా పాలన ను నడిపిస్తుంటే.. బిల్లా రంగాలు గా జూబ్లీహిల్స్ లో ఆటో లో కేటీఆర్ హరీష్ రావు లు తిరుగుతున్నారు..నా తమ్ముడు నవీన్ యాదవ్ ను మీరందరు ఈ ఉప ఎన్నికల్లో గెలిపించాక ఈ ప్రాంత ప్రజలకు 4000 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే భాద్యత నాది అని అన్నారు..మీ అందరి మద్దతు ను చూస్తే రేపు జరగబోయే ఎన్నికల్లో 30.000/- వేల మెజారిటీ తో గెలిపిస్తారని నమ్మకం వచ్చిందన్నారు..

## త్రిపుర' పౌర్ణమి విశిష్టత, కార్తీక పౌర్ణమి మహిమాన్వితం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత పవిత్రమైనదిగా, మహిమాన్వితమైనదిగా పురాణాలు వర్ణిస్తున్నాయి. నవంబర్ 05 బుధవారం దీపారాధనకు, హరిహరాల పూజకు విశేష ప్రాముఖ్యత ఉంది. శివ, విష్ణు ఆలయాలలో దీపాలు వెలిగించడం, ఉసిరికాయల ప్రమిదలలో దీపార్చన చేయడం శుభఫలితాలను ప్రసాదిస్తుందని విశ్వాసం. ఈ పున్నమి రోజున దీపారాధన వాతావరణ శుద్ధికి, ఆరోగ్యానికి దోహదం చేస్తుందని వైజ్ఞానికంగా కూడా నిరూపితమైంది. అలాగే భక్తేశ్వర వ్రతం వంటి వ్రతాలు స్త్రీలకు సౌభాగ్యప్రద మైనవిగా శాస్త్రాలు చెబుతున్నాయి. పురాణ ప్రకారం, త్రిపురాసురులను సంహరించిన శివుడి విజయోత్సవంగా ఈ పౌర్ణమిని "త్రిపుర పౌర్ణమి"గా పిలుస్తారు. శివాలయాలలో జరిపే జ్వాలాతోరణోత్సవం ఈ దినానికి ప్రధాన ఆకర్షణ. కార్తీక మాసంలో పున్నమి నాడు స్నానం, ఉపవాసం, దీపారాధన, దానం వంటి ఆచారాలు ఆధ్యాత్మిక, ఆరోగ్యపరమైన ఫలితాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. దైవదర్శనం, దీపదానం, సాలగ్రామదానం వంటి పుణ్యకార్యాలు సకల శుభఫలితాలను అందిస్తాయని విశ్వాసం. దైవారాధనతో త్రిపుర పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకుందాం! "జర్నలిస్ట్ కృష్ణ"

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిలాభక్తులు 140 కుటుంబాలతో కార్తిక వ్రతాలు నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి కార్తీక వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో జిల్లాలోని కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 140 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు.ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన,విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కు తుందన్నారు.ఈ వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లుతెలిపారు.ఈకార్యక్రమంలోఅర్చకులు జయంత్,శుక్లా, అరవింద్, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్, శేఖర్, సుబ్రహ్మణ్యం, సూర్య కళ, భక్తులు శివుడు, శైలజ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్,పురుషోత్తం ,బాబయ్య , భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో -ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పుణ్యక్షణాన్ని ఆయన కుమారుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి కన్నె స్వామి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించడం విశేషం. అయ్యప్ప భక్తులు వందలాదిమంది శరణు ఘోషలతో పూజా ప్రాంగణం నిండిపోగా, "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాల తో పరిసరాలు మారుమోగా యి. పూజ ప్రారంభానికి ముందు అయ్యప్ప మాలధారులు భక్తి కీర్తనలతో వాతావరణాన్ని ఆధ్యాత్మికతతో నింపారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, హోమం, దీపారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేయబడింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆచార వ్యవహారాలపై, భక్తి భావనపై పండితులు వివరణ ఇచ్చి, కార్తీక పౌర్ణమి పవిత్రతను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అనేక అయ్యప్ప స్వాములు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ప్రముఖ భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భక్తుల సమూహం భజనలతో, హరినామ సంకీర్తనలతో ఈ వేడుకను మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. ఈ కార్యక్రమం ద్వారా తుమ్మల కుటుంబం భక్తి పరంపరను కొనసాగిస్తూ, సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పునరుద్ధ రించిందని పాల్గొన్న భక్తులు అభిప్రాయపడ్డారు.

## రంగలాల్ కుంట సరస్సును సుందర వనంగా తీర్చిదిద్దిన వర్చుసా ఫౌండేషన్‌ను

### -అభినందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్ గూడలో ఉన్న రంగలాల్ కుంట చెరువు పున రుద్ధరణను విజయ వంతంగా పూర్తి చేసిన వర్చుసా ఫౌండేషన్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభినందించారు. జిహెచ్ఎంసి భాగ స్వామ్యంతో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మద్దతుతో వర్చుసా కార్పొరేషన్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఈ చెరువు సుందరీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..రంగలాల్ కుంట పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం కలిసి సాధించిన అద్భుత ఫలితం అని, పర్యా వరణ సంరక్షణలో ఇది ఒక మైలురాయి అని అన్నారు. మురికి నీటితో నిండిన ఈ చెరువు ఇప్పుడు సుజల జలంతో కళకళలాడే సుందర సరస్సుగా మారిందని ఆయన పేర్కొన్నారు. పునరుద్ధరణలో భాగంగా చెరువు అడుగుభాగం డీసిల్టింగ్,బయో-రిమిడియేషన్ వ్యవస్థలు, వీర్ గేట్, నడక మార్గాలు, గ్రీన్ జోన్, గెజిబోలు, సీటింగ్ ప్రదేశాలు ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం చెరువులో 24 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. 14కిపైగా స్థానిక పక్షులు, సీతాకోకచిలుకలు తిరిగి వస్తుండడం పర్యావరణ పునరుజ్జీవనా నికి సంకేతమని ఆయన తెలిపారు. వర్చుసా సిఎఫ్ఓ అమిత్ బజోరియా మాట్లాడుతూ..పర్యావరణం సమాజ శ్రేయస్సు కోసం సుస్థిర పరిష్కారాలు అందించడమే మా లక్ష్యం, ఒకప్పటి బంజరు స్థలం ఇప్పుడు జీవవైవిధ్యంతో నిండిన వనరుగా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, టిజిఐఐసి జోనల్ కమిషనర్ ఎం.కవిత, మాధురి దుగ్గిరాల (గూగుల్), వర్చుసా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరంలో 72 మందికి పరీక్షలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 23 నవంబర్ 2025 పురస్కరించుకొని శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరంలో ప్రత్యేక ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 72 మందికి ఆప్తాలమిక్ వైద్యులు స్రవంతి కంటి పరీక్షలు జరపగాఅందులో 10 మందికి క్యాటరాక్ట్ కంటిపోర ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ కు తరలించారు.కంటి ఆపరేషన్ అనంతరం నాగర్ కర్నూల్ కు వారిని చేర్చునున్నట్లు శంకర్ కంటి ఆసుపత్రి శిబిరాబాధ్యులు విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సభ్యులు బాలకృష్ణ,రంగారావు, సుమలత,ఆస్పత్రి సిబ్బంది దివ్య,అనుదీప్,సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయంలో కార్తీక సత్యనారాయణ స్వామి వ్రతాలు...

### 36 మంది దంపతులచే కార్తీక వ్రతాలు

### 825 మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ.

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా బుధ వారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 36మంది దంపతులతో




సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగానిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం,శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు.ఆలయ ఆవరణలోనిశివాల యంలోపరమశివునికి భక్తులు అభిషేక పూజలు, ఎండబెట్ల గ్రామంలోని భీమవరం శివాలయంలో భక్తులు అభిషేక పూజలు చేశారు. రామాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దీపోత్సవం భక్తిశ్రద్ధలతో చేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 825మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి,కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ ,అర్థం రవీందర్, టి.మల్లేష్,రమాదేవి, రత్నమాల,శారద,నారాయ ,శివ,పుల్లయ్య, మన్యపు రెడ్డి, బాలస్వామి, చారి, నరసింహ గౌడ్,రాజు, గొల్లరాములు సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులుమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 08, | పేజీలు -12 | గురువారం - 06 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- మొత్తం ఓటర్లలో 12.5 శాతం ఫేక్ ఓటర్లే
- బ్రెజిల్ కు చెందిన మోడల్ హర్యానాలో మూడు ఓట్లు
- ఒకే మహిళ వందసార్లు ఓటేసిందని రాహుల్ ఆరోపణ




ఢిల్లీ: హర్యానా ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో మీడియాతో లైవ్ ఏర్పాటు చేసి మిగతా.. 4లో

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది..

### ఈ విషయాన్ని కవిత చెప్పారు: రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి

జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి



హైదరాబాద్: బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

## ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలి

### రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య

తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు

కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మిగతా.. 4లో



4లో


## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు... సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

- 2026 ఎన్నికలపై విజయ్ పార్టీ కీలక నిర్ణయం
- సీఎం అభ్యర్థిగా దళపతి!
- మహాబలిపురంలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం
- డీఎంకే, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయంటూ విమర్శలు
- మొత్తం 12 కీలక రాజకీయ తీర్మానాలకు ఆమోదం
- ఎన్నికల పొత్తులపై తుది నిర్ణయం విజయ్‌దేనని స్పష్టీకరణ

## నేడు బీహార్ తొలి దశ ఎన్నికల పోలింగ్...

- బరిలో తేజస్వి, 16 మంది మంత్రులు
- నవంబరు 6న బీహార్ తొలి దశ ఎన్నికల పోలింగ్
- 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో జరుగనున్న ఓటింగ్
- బరిలో 16 మంది మంత్రులు, తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు
- రాఘోపూర్ నుంచి పోటీలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్
- సంగీత, సినీ ప్రముఖులు మైథిలి ఠాకూర్, ఖేసరి లాల్ పోటీ
- నితీశ్ కుమార్ ప్రభుత్వానికి పరీక్షగా మారిన తొలి విడత



బీహార్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు మిగతా.. 4లో



4లో


## కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోండి: ఈసీకి ఫిర్యాదు

- కేటీఆర్‌పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు
- ఎన్నికల ప్రచారంలో మైనర్లను వాడుకుంటున్నారని ఆరోపణ
- క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఓటరు షఫీయుద్దీన్ డిమాండ్

## ఢిల్లీ వాయు కాలుష్యం... భారత్‌కు సహాయం చేసేందుకు సిద్ధమన్న చైనా

ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో 400 పాయింట్లు దాటిన గాలి నాణ్యత సూచి



2లో


గాలి నాణ్యత దిశగా గణనీయ విజయాలు సాధించిన చైనా

భారత్ సమస్య పరిష్కారానికి సహకరిస్తామని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి ట్వీట్

## అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!

అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు గూగుల్ శ్రీకారం



4లో


'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో కొత్త పరిశోధన కార్యక్రమం

సౌరశక్తితో పనిచేయనున్న టీపీయూ ఆధారిత శాటిలైట్లు

2027 నాటికి రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగం

ఏఐ భారీ విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ మార్గం

భూమిపై వనరుల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

## బ్యాలెట్‌పై నేను లేను, అందుకే ఓడిపోయాం

సొంత పార్టీ ఓటమిపై డొనాల్డ్ ట్రంప్

అమెరికా కీలక ఎన్నికల్లో డెమోక్రాట్ల ఘన విజయం



4లో


- రిపబ్లికన్ల ఓటమికి కారణం తాను బ్యాలెట్‌పై లేకపోవడమేనన్న ట్రంప్
- ప్రభుత్వ షట్‌డౌన్ కూడా ఓటమికి మరో కారణమని వ్యాఖ్య

## రుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయం

### తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు

హైదరాబాద్: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..

"గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్‌లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం..




కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకోవాలని తీర్మానించాం. టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నాం.

తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం...

శ్రీనివాస సేతు పేరు బదులుగా తిరుపతి ఫ్లైఓవర్‌కు గరుడ వారధి అని పెట్టాం. కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్‌కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీఎం చంద్రబాబు సహకారంతో ఆ హోటల్‌ను అక్కడి నుంచి తీసేయించి వేరే చోటికి మార్చాం. తిరుమలలో దాదాపు 1500 దుకాణాలకు ఇష్టా రాజ్యంగా అనుమతులు ఇచ్చారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి మిగతా.. 4లో



4లో


## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

### మంత్రి నాదెండ్ల మనోహర్

- ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి
- గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ
- జనవరి నుంచి కార్డుదారులకు రూ.18కే కిలో గోధుమపిండి పంపిణీ
- రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్‌లు అందజేత
- ఈ-క్రాప్ నమోదు చేసినా ధాన్యం కొంటామని రైతులకు భరోసా




# కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

## మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి: కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో "%ఎ×%" అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

కొత్త పథకాలు, రైతులకు భరోసా

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్ టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ వైస్ చైర్మన్-ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

మూడవ పేజి తరువాయి

హర్యానా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించిన వివరాలను ప్రదర్శిస్తూ వివరించారు. హర్యానాలోని ప్రతీ ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు ఫేక్ ఓటరేనని రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మొత్తంగా 12.5 శాతం మంది ఫేక్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. బ్రెజిల్ కు చెందిన మోడల్ ఒకరు హర్యానా ఎన్నికల్లో సీమ, స్వీటీ, సరస్వతి పేరుతో మూడుసార్లు ఓటేసిందని ఆయన చెప్పారు. ఒకే మహిళ, ఒకే ఫొటోతో వేర్వేరు పోలింగ్ బూత్ లలో వంద ఓట్లు వేసిందన్నారు. రాహుల్ గాంధీ సాక్ష్యాలతో పాటుగా ఈ ఆరోపణలు చేశారు. ఓటర్ జాబితాలోని తప్పులను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ.. పోలింగ్ సందర్భంగా బూత్ లెవల్ నుంచే అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ తలుచుకుంటే ఓటర్ జాబితాలోని ఈ అక్రమాలను కేవలం క్షణాల వ్యవధిలో తొలగించగలదని అన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీకి ఈసీ వంతపాడుతూ అక్రమాలకు కొమ్ముకాస్తోందని రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఓటు హక్కు నమోదుకు హౌస్ నెంబర్ తప్పనిసరి కావడంతో ఇళ్లు లేని నిరుపేదలకు ఇబ్బంది కలుగుతోందని ఈసీ ఓ కొత్త రూల్ తీసుకొచ్చిందని రాహుల్ గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలు ఓటు హక్కు నమోదు సమయంలో ఇంటి నెంబర్ ను 'జీరో' గా పేర్కొనే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. అయితే, ఈ విధానం వెనక నిరుపేదలకు ఓటు హక్కు కల్పించాలనే సదుద్దేశం కన్నా అక్రమ ఓటర్లు, ఫేక్ ఓటర్లకు జాబితాలో చోటు కల్పించాలనే దురుద్దేశమే ఉందని రాహుల్ విమర్శించారు. ఎన్నికల జాబితాలో ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న పలు ఓటర్ల ఇళ్లను తన టీమ్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన ఈ పరిశీలనలో సంచలన విషయాలు బయటపడ్డాయని రాహుల్ చెప్పారు. ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న ఓ నిరుపేద ఇల్లు ఇదేనంటూ స్క్రీన్ పై ఓ భారీ భవంతిని చూపించారు. ఇంత పెద్ద భవనానికి ఇంటి నెంబర్ లేదని, ఈ ఇంటి యజమాని పేరు సహా పలువురు అక్రమార్కులకు ఇదే విధంగా ఓటు హక్కు కల్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలి

మూడవ పేజి తరువాయి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# నేడు బీహార్ తొలి దశ ఎన్నికల పోలింగ్...

మూడవ పేజి తరువాయి

పోలింగ్‌పైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11 మంది బీజేపీ కోటాకు చెందినవారు కాగా, ఐదుగురు జేడీ(యూ) మంత్రులు ఉన్నారు. ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

ప్రధాన అభ్యర్థులు, ఆసక్తికర పోరు

ఈ ఎన్నికల్లో పలు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థి అరుణ్ కుమార్ షాతో పాటు, జన్ సురాజ్, జన్ తంత్రిక్ జనతాదళ్ అభ్యర్థులు కూడా బరిలో ఉండటంతో చతుర్ముఖ పోరు నెలకొంది. వైశాలి జిల్లాలోని రాఘోపూర్, తేజస్వి యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. ఇక్కడ ఆయన ఎన్డీయే అభ్యర్థి సతీశ్ యాదవ్‌ను ఢీకొంటున్నారు.

పాట్నా రూరల్ పరిధిలోని మొకామా స్థానం, దులార్‌చంద్ యాదవ్ హత్య కేసు నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ జేడీ(యూ) నుంచి అనంత్ సింగ్, ఆర్జేడీ నుంచి వీణా దేవి పోటీ పడుతున్నారు. ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాలకు చెందిన వారు కావడంతో పోరు రసవత్తరంగా మారింది.

కళాకారుల హవా.. కుల సమీకరణాలు

ఈ ఎన్నికల్లో కళారంగానికి చెందిన ప్రముఖులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్‌ను బీజేపీ దర్భంగా జిల్లాలోని అలీనగర్ నుంచి బరిలోకి దించింది. ఆమె ఆర్జేడీ అభ్యర్థి వినోద్ మిశ్రాతో తలపడుతున్నారు. మిథిలాంచల్ ప్రాంతంలో మైథిలికి ఉన్న ప్రజాదరణ ఆమెకు ఎంతవరకు కలిసొస్తుందో చూడాలి. భోజ్‌పురి సూపర్ స్టార్ కేసరి లాల్ యాదవ్ సారన్ జిల్లాలోని ఛాప్రా నుంచి ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు. ఇక, లఖిసరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాంగ్రెస్ అభ్యర్థితో తలపడుతూ వరుసగా మూడో విజయంపై కన్నేశారు. బేగుసరాయ్‌లో బీజేపీ అభ్యర్థి కుందన్ కుమార్‌కు, కాంగ్రెస్‌కు చెందిన అమితా భూషణ్‌కు మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ కుల సమీకరణాలు కీలకం కానున్నాయి. పాట్నాలోని పట్టణ నియోజకవర్గమైన బకీపూర్‌లో బీజేపీ నేత నితిన్ నబిన్ మరోసారి పోటీ చేస్తున్నారు.

## ట్రంప్-జిన్‌పింగ్ సమావేశం ఎఫెక్ట్...

# టారిఫ్‌పై చైనా కీలక నిర్ణయం

చైనా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం కొంత సద్దుమణిగింది. ఈ క్రమంలో సుంకాలను తగ్గించే దిశగా రెండు దేశాలు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అమెరికా వస్తువులపై అదనంగా ఉన్న 24 శాతం సుంకాల సస్పెన్షన్‌ను పొడిగిస్తున్నట్లు చైనా ప్రకటించింది. ఈ పొడిగింపు ఒక సంవత్సరం పాటు అమలులో ఉంటుంది. అయితే, పది శాతం టారిఫ్ మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం నవంబర్ 10 నుంచి అమలులోకి రానుంది. గత నెల చివరలో దక్షిణ కొరియా వేదికగా జరిగిన ట్రంప్, జిన్‌పింగ్ భేటీ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఆ తరువాత ట్రంప్ మాట్లాడుతూ, ఆ భేటీ అద్భుతంగా జరిగిందని, సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఫెంటానిల్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల రవాణాను అడ్డుకునేందుకు జిన్‌పింగ్ కృషి చేస్తారని విశ్వసిస్తున్నానని, అందుకే ఫెంటానిల్ సుంకాలను 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు.

## 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక'

# విడుదల చేసిన కేటీఆర్... రేవంత్ రెడ్డికి సవాల్

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

## ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు డాక్టరేట్...

# మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు అరుదైన గౌరవం లభించింది. న్యాయ, చట్ట పరిరక్షణ రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "చట్టం, న్యాయ పరిరక్షణకు గవర్నర్ గారు చేస్తున్న అపారమైన కృషికి దక్కిన అరుదైన గౌరవం ఇది. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది గర్వకారణం" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సేవకు లభించిన గౌరవంగా దీనిని భావిస్తున్నట్లు ఆయన తన సందేశంలో తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడు కర్ణాటక స్టేట్ లా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఆయన న్యాయ సేవలకు లభించిన మరో ముఖ్యమైన గుర్తింపుగా భావిస్తున్నారు.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత...

# ముగ్గురు మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

### ముమ్మరంగా కూంబింగ్

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## రుమల దేవదేవుడి పవిత్రతను

# పెంచాలనేది బోర్డు నిర్ణయం

మూడవ పేజి తరువాయి

బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి ఉండేవి.. ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజాముకి మార్చాం. అలిపిరి టోల్‌గేట్ వద్ద కొత్త సాంకేతికత ఏర్పాటు చేస్తున్నాం. శ్రీవాణి ట్రస్ట్ కింద 5వేల ఆలయాలు నిర్మించాలని తీర్మానించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాలు, భజన మందిరాలు నిర్మిస్తాం. తితిదేకు 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపాలి అనుకుంటున్నాం. తితిదే పరిధిలో ఉండే ఆలయాల్లో నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు రాజధానిలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపాయి. ఒంటిమిట్టలో 100 గదుల వసతి గృహం నిర్మాణం చేయాలని నిర్ణయించాం.

### కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాల నిర్మాణం..

వెంకటేశ్వర గోశాల నిర్వహణ మెరుగుపరచడంపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం. నివేదిక వచ్చిన తరువాత కార్యాచరణ ఉంటుంది. సిమ్స్ ఆసుపత్రిలో మెడికల్ మాఫీయా నడుస్తుంది.. ఆసుపత్రే మెడికల్ షాప్స్ నిర్వహించాలని నిర్ణయించాం. తిరుపతి ఎయిర్‌పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. పేరుతో పాటు ఎయిర్ పోర్ట్‌ని ఆలయం సెట్ లాగా ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి ఎయిర్ పోర్ట్ అంటే వెంకటేశ్వర స్వామి ఆలయం గుర్తు వచ్చేలా తీర్చిదిద్దుతాం. తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టికెట్ల జారీలో సైబర్ నేరాలకు పాల్పడిన వారిని తొలగించి.. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ని ఏర్పాటు చేశాం. అన్నమయ్య జన్మించిన తాళ్లపాకను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. తితిదే కొనుగోళ్ల విభాగంలో జరిగిన అవకతవకలపై ఏసీబీ విచారణకు ఆదేశించాం. రూ.30 కోట్లతో కరీంనగర్‌లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

# నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం




బిహనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వరంగల్ టౌన్ : ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు.వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునిల్ థియేటర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

# సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఒంటరిగానే దిగనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మహాబలిపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విజయ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 41 మందికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ విషాద ఘటన తమకు ఒక బాధాకరమైన గుణపాఠం అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పార్టీ పేర్కొంది. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ రాజకీయ, విధానపరమైన వైఖరిని స్పష్టం చేస్తూ మొత్తం 12 తీర్మానాలను ఆమోదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు.

శ్రీలంక నౌకాదళం పదేపదే తమిళ మత్స్యకారులను అరెస్ట్ చేస్తున్నా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాయని టీవీకే విమర్శించింది. తమిళనాడులో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని ఆరోపిస్తూ, కోయంబత్తూరు కళాశాల విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఉదాహరణగా చూపింది. మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడింది. అదేవిధంగా, ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులపై, పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న వరిపై ఆందోళన వ్యక్తం చేసింది. చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇక, ఎన్నికల పొత్తులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఆ అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో తమ పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని తీర్మానాల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, భద్రతా కారణాల దృష్ట్యా సమావేశ వేదిక వద్ద ఏర్పాటు చేసిన పార్టీ బ్యానర్లు, జెండాలను పోలీసులు తొలగించారు.

## కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి,

# చర్యలు తీసుకోండి: ఈసీకి ఫిర్యాదు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు అందింది. ఎన్నికల ప్రచారంలో మైనర్లను వాడుకుంటున్నారని ఆరోపిస్తూ, ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని షఫీయుద్దీన్ అనే ఓటరు తన ఫిర్యాదులో కోరారు. ఎన్నికల నియమావళిని కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని, పిల్లలను ప్రచారంలో భాగం చేయడం చట్టవిరుద్ధమని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కేటీఆర్ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా వివాదాస్పదమయ్యాయి. 'ఓటుకు రూ.5 వేలు తీసుకోండి, బీఆర్ఎస్‌కే ఓటేయండి' అని ఆయన మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, కాంగ్రెస్ నేతలే తనపై కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కోసం కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆయన ప్రత్యారోపణలు చేస్తున్నారు. ఈ పరస్పర ఆరోపణలు, ఫిర్యాదులతో ఉపఎన్నిక వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

# బ్యాలెట్‌పై నేను లేను, అందుకే ఓడిపోయాం

అమెరికా: అమెరికాలో జరిగిన కీలక ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ విజయదుందుభి మోగించింది. జనవరిలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన ఈ మొదటి ప్రధాన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అయితే, ఈ ఓటమిపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రిపబ్లికన్ల ఓటమికి గల కారణాలను ఆయన విశ్లేషించారు. తాను బ్యాలెట్‌పై లేకపోవడం, ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావమే ఓటమికి దారితీశాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలపై ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ, "ట్రంప్ బ్యాలెట్‌పై లేరు, ప్రభుత్వ షట్‌డౌన్.. ఈ రాత్రి ఎన్నికల్లో రిపబ్లికన్లు ఓడిపోవడానికి ఈ రెండే కారణాలని పోల్‌స్టర్స్ చెబుతున్నారు" అని పోస్ట్ చేశారు. ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ డెమోక్రాట్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "డెమోక్రాట్లకు వేసే ఓటు మరణశాసనమే. రిపబ్లికన్లకు ఓటేయండి" అని ఆయన పిలుపునిచ్చారు. వర్జీనియా, న్యూజెర్సీ ఓటర్లను ఉద్దేశించి, రిపబ్లికన్లకు ఓటేస్తే ఇంధన ధరలు భారీగా తగ్గుతాయని, అదే డెమోక్రాట్లకు వేస్తే ధరలు రెట్టింపు, మూడింతలు, నాలుగు రెట్లు కూడా అవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా న్యూయార్క్ నగర మేయర్ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీపై ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. మమ్దానీ గెలిస్తే న్యూయార్క్ నగరానికి ఫెడరల్ నిధులు నిలిపివేస్తామని సోమవారం హెచ్చరించారు. "అనుభవం లేని కమ్యూనిస్ట్ అయిన మమ్దానీ గెలవడం కంటే, విజయవంతమైన రికార్డు ఉన్న డెమోక్రాట్ గెలవడమే మేలు" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలను, అంచనాలను తలకిందులు చేస్తూ జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. శతాబ్ద కాలంలో నగరానికి అత్యంత పిన్న వయస్కుడైన మేయర్‌గా ఆయన జనవరి 1న బాధ్యతలు స్వీకరించనున్నారు. మరోవైపు, ఎన్నికల ఫలితాల అనంతరం 'ట్రంప్ మీ అధ్యక్షుడు' అంటూ వైట్‌హౌస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు..

# గూగుల్ సంచలన ప్రకటన!

### అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు గూగుల్ శ్రీకారం

ఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజం గూగుల్ మరో భారీ ప్రయోగానికి తెరతీసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోసం ఏకంగా అంతరిక్షంలోనే డేటా సెంటర్లను నిర్మించేందుకు పరిశోధనలు ప్రారంభించినట్లు సంచలన ప్రకటన చేసింది. 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో ఈ 'మూన్‌షాట్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో ఈ ప్రాజెక్ట్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనుందని కంపెనీ భావిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా, గూగుల్ తన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్స్ (టీపీయూ)లను అంతరిక్షంలోకి పంపనుంది. సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఏఐ డేటా సెంటర్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉపగ్రహాలను ఒకదానికొకటి ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్స్ ద్వారా అనుసంధానిస్తారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అంతరిక్షంలో భారీ డేటా సెంటర్లు రానున్నాయని అంచనా వేసిన కొన్ని వారాలకే గూగుల్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ సందర్భంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. "మా టీపీయూలు అంతరిక్షంలోకి వెళు_న్నాయి. క్వాంటం కంప్యూటింగ్, అటానమస్ డ్రైవింగ్ లాంటి మా మూన్‌షాట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్'ను ప్రారంభించాం. సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతరిక్షంలో ఏఐ వ్యవస్థలను ఎలా నిర్మించవచ్చో అన్వేషిస్తున్నాం" అని తెలిపారు. 2027 ప్రారంభం నాటికి ప్లానెట్ సంస్థ భాగస్వామ్యంతో రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాలను ప్రయోగించడమే తమ తదుపరి లక్ష్యమని ఆయన వివరించారు.

### అంతరిక్షంలోనే ఎందుకు?

ఏఐ అల్గారిథమ్‌లకు అపారమైన విద్యుత్ శక్తి అవసరం. భూమిపై ఈ విద్యుత్ అవసరాలు పర్యావరణంపై భారం మోపుతున్నాయి. దీనికి పరిష్కారంగా గూగుల్ అంతరిక్షాన్ని ఎంచుకుంది. భూమి మీద కంటే అంతరిక్షంలోని సరైన కక్ష్యలో ఉండే సోలార్ ప్యానెల్ 8 రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది. దాదాపు నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్యాటరీల అవసరం కూడా తగ్గుతుంది. భూమిపై వనరుల వినియోగాన్ని తగ్గించి, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాలంటే అంతరిక్షమే సరైన ప్రదేశమని గూగుల్ తన ప్రకటనలో పేర్కొంది. అయితే, ఈ ప్రాజెక్టులో రేడియేషన్, థర్మల్ మేనేజ్‌మెంట్, సిస్టమ్ విశ్వసనీయత వంటి అనేక సాంకేతిక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే తమ ట్రిలియం-జనరేషన్ టీపీయూలు భూమికి సమీప కక్ష్యలోని రేడియేషన్‌ను తట్టుకోగలవని ప్రయోగాల్లో తేలినట్లు గూగుల్ తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించి, భవిష్యత్తులో అంతరిక్ష ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించే దిశగా గూగుల్ తన పరిశోధనలను ముమ్మరం చేస్తోంది.

## ఢిల్లీ వాయు కాలుష్యం...

# భారత్‌కు సహాయం చేసేందుకు సిద్ధమన్న చైనా

ఢిల్లీ: ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయిన నేపథ్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలు తీవ్రమైన వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) గణాంకాల ప్రకారం చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400 మార్కును దాటింది. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో చైనా గణనీయమైన విజయాలు సాధించిందని, ఈ విషయంలో భారత్‌కు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు తమ దేశం కూడా తీవ్రమైన పొగమంచుతో ఇబ్బంది పడిందని, అలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారితో తమ అనుభవాలను పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని యూజింగ్ పేర్కొన్నారు. భారత్ త్వరలోనే ఈ పరిస్థితి నుంచి బయటపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. గతంలో పొగమంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చైనా, గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఒకప్పుడు బీజింగ్‌తో పాటు పలు చైనా నగరాలు, పారిశ్రామిక కేంద్రాల్లో కాలుష్యం తీవ్రంగా ఉండేది. దీనిని గుర్తించినా చైనా ప్రభుత్వం కఠినమైన నియంత్రణ చర్యలు చేపట్టింది. గాలి నాణ్యత ప్రమాణాలను నిర్దేశించి వాటిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు శిక్షలు కూడా అమలు చేసింది. ఫలితంగా గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో చైనా వేగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లింది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో కాలుష్య కారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు కొన్ని కర్మాగారాలను పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించింది. ఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుపడింది. ఢిల్లీతో సహా భారత్‌లోని నగరాల్లో కూడా చైనా తరహా కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం చేయాలి



పెద్దపల్లి. నవంబర్ .5బీ (లోకల్ గైడ్)దళిత క్రైస్తవుల కోసం లక్ష గొంతుల కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలోని జాయిన్ న్యూ లైఫ్ చర్చిలో మిల్లర్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ ప్రెసిడెంట్ విజయ రాజు గద్దపాటి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హెూదాను మేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో.. అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎలక్షన్లలోను సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విజయ రాజు గారికి క్రైస్తవ సమాజ సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మేషక్ పాల్, పాస్టర్స్ దివాకర్, ఎన్. అశోక్ , లూకా , ఇన్ జమ్ డేవిడ్, మధు అశోక్, సుధాకర్ యేసు రత్నం, అబ్రహం, ఆదిత్య , రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఐ.టి.ఐ కళాశాల అభివృద్ధికి రూ. 1 కోటి నిధుల మంజూరుపై హర్షం వ్యక్తపరిచిన ప్రజానీకం..



పెద్దపల్లి, నవంబర్..5..(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్ మరియు కళాశాలలో హైమాక్స్ లైట్స్, టాయిలెట్స్, డ్రైనేజీ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కోసం పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వం తరుపున ?1 కోటి రూపాయల నిధులను మంజూరు చేపించినందుకు వాకర్స్ అసోసియేషన్ వారు మరియు పట్టణ ప్రజానీకం ఎమ్మెల్యే విజయరమణ రావు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెడుతూ ఘనంగా సంబరాలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఐ టి.ఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్ మరియు హైమ్యాక్స్ లైట్లు, టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ మరియు ఇతర అభివృద్ధి పనులకు రూ. 1 కోటి నిధులను మంజూరు చేపించడం గొప్ప విషయమని అన్నారు. గౌరవ ఎమ్మెల్యే విజయరమణ గారి నేతృత్వంలో పెద్దపల్లి పట్టణం మరియు నియోజకవర్గ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని వారు కొనియాడారు. అడిగిన వెంటనే ఐ.టి.ఐ కళాశాలను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే గారికి వారందరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు, మాజీ కౌన్సిలర్లు, పెద్దపల్లి పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ) :-జనగామ జిల్లారఘునాథపల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా ఘనంగా దుప్పట్లు పంపిణీ సేవా కార్యక్రమాన్ని కాంటేవాడ రాధా-బుగ్గాజి దంపతులు ఘనంగా నిర్వహించారు, అలాగే



వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైతే ప్రజలకు సేవ కార్యక్రమాలు ఎటువంటి స్వార్థపూరితం లేకుండా నిర్వహిస్తారో వారు సమాజంలో దేవుడిగా కీర్తించబడతారు అదే ఉద్దేశంతో శ్రీ సత్య సాయి బాబా గారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఈ సమాజానికి అందించారు కాబట్టి వారు ఈ జగతికి దైవంగా పూజింపబడ్డారు కాబట్టి వారి అడుగుజాడల్లోనే మనం కూడా నడవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ ఫణి కిశోర్ ,జిల్లా లైబ్రరీ చైర్మన్ మారుజోడు రాంబాబు , స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. భరత్ , పంచాయతీ కార్యదర్శి నాజియా తబస్సుమ్ , గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీ మాధవి మధు, సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు శ్రీ సిహెచ్ . జీవన్ , శ్రీ సత్యసాయి సేవాసంస్థల. జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ బి. రవి , కన్వీనర్ శ్రీ రమేష్ ,జిల్లా మహిళా సేవా సమన్వయకర్త శ్రీమతి కాంటేవాడ రాధ -బుగ్గాజీ , జిల్లా యువ సమన్వయ కర్త శ్రీ. బాలనరసింహచారి , మరియు గ్రామ పెద్దలు దీగోజు సాంబ చారి, బైరగోని బాలరాజు గౌడ్, గంపల నరసయ్య, పెంతల ఎల్లారెడ్డి, అనుముల రామచందర్, ఆలేటి సాంబారావు, పర్వత సుమన్ రావు, శ్రీ సత్య సాయి సేవా సంస్థల సభ్యులు, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవాన్ సత్యసాయి బాబా బోధించిన " అందరినీ ప్రేమించు-అందరికీ సేవ చేయండి" అనే సేవా సూత్రాలను గుర్తు చేసుకున్నారు.సిద్ధాంతాలను స్మరించారు

## అందుబాటులోకి విద్యుత్ ఎమర్జెన్సీ టీం




ఖమ్మం: లోకల్ గైడ్ :ఏదిలాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఏదిలాపురం మున్సిపాలిటీ నందు శ్రీ గౌరవ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఎస్సీ ఖమ్మం చేతులు మీదుగా ఈ ఆర్ టి(ఎమర్జెన్సీ రిస్టోరేషన్ టీమ్) వెహికల్ ను ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం కార్పొరేషన్లు మరియు ఖమ్మం వంటి టౌన్లు వరకే ఉన్న సదుపాయాన్ని ఈరోజు ఏదిలాపురం మున్సిపాలిటీకి కూడా అవసరం ఉన్నది అని గుర్తించి శ్రీ గౌరవ ఎస్సీ పట్టుదలతో వెహికల్ ను శాంక్షన్ చేయించడం జరిగింది.అట్టివేకిల్లో మాన్ పవర్ మరియు మెటీరియల్స్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఏవిధమైనా విపత్తులు సంభావించి స్తంభాలు పడిపోయిన, చెట్లు కూలిపోయిన లైన్లు సరిచేసి వీలైనంత త్వరగా వినియోగదారులకి కరెంటు పునరుద్ధరణ చేయుటానికి వీలు ఉంటుంది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ గౌరవ ఈ గారు సిహెచ్ నాగేశ్వరరావు గారు మరియు ఏడిఈ గారు బి రామకృష్ణ గారు ఏ ఈ పల్లి గూడెం, తిరుమలాయపాలెం, ఏఈ ఏదిలాపురం మరియు సిబ్బంది పాల్గొన్నారు

## మైసిగండి అమ్మ వారి దేవస్థానానికి 25 వేలు విరాళం అందజేత

### అమ్మ వారి ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ విజితా రెడ్డి దంపతులు



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కార్తీక పౌర్ణమి సందర్భంగా కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ వెల్దండ మాజీ జెడ్పిటిసి డాక్టర్ ద్యాప విజితా ఆనంద్ రెడ్డి కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి సన్నిధిలోనీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరమేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. అనంతరం మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు బ్రహ్మోత్సవాల సందర్భంగా మైసిగండి మైసమ్మ అమ్మవారి దేవాలయానికి తన వంతుగా 25వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు విజితా రెడ్డి దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సందర్భంగా పురస్కరించుకొని మైసి గండి మైసమ్మ తల్లి శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగిందని అని అన్నారు ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణానికి వచ్చి దర్శించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ మైసమ్మ అమ్మవారి అనుగ్రహం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా కోరారు.

## నిండు కుండలా గ్రామంలోని నల్ల చెరువు రైతులతో కలిసి పూజలు నిర్వహించిన రాజేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) తలకొండపల్లి మండలంలోని చంద్రధాన గ్రామములోని నల్లచెరువు పూర్తిగా నీటితో నిండి అలుగు పారుచున్నది. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ గ్రామ అధ్యక్షుడు. ఏన్నేడ్ల రాజేందర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చెరువు నిండడం శుభ పరిణామం అని దీనితో చంద్రధన.రాంపూర్.. జంగారెడ్డిపల్లి. నీరు పైకి వస్తుందని పంటలు సమృద్ధిగా పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బక్కి యాదగిరి. రఘు. జంగయ్య. మోహన్ రె మాలడ్డి. రవీందర్ రెడ్డి సత్తయ్య.శ్రీరామ కృష్ణయ్య. మాల జంగయ్య.విష్ణు చింటూ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం

### గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

### నిత్య అన్న ప్రసాద (భిక్ష ) కార్యక్రమం

### ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం అని ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూమి మీద జీవించే ప్రతి మానవుడు దైవానుగ్రహం కోసం పరితపించాలని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కడ్తాల్ పట్టణ శివాలయ ఆవరణలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆవరణ అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది.. డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్, కడ్తాల సింగల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్య అన్న ప్రసాద (భిక్ష) కార్యక్రమాన్ని స్వాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 12 : 30 నిమిషాల నుంచి 3 : 30 వరకు బిక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి మానవుడు చెడుకు దూరంగా ఉంటూ.భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. గత 10 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప మాలదరణ స్వాములే కాకుండా ఆంజనేయ ఇతర మాల ధరించిన స్వాములకు నిత్య అన్న ప్రసాద (బిక్ష) కార్యక్రమాన్ని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ శ్రీకారం చుట్టారన్నారు. నవంబర్ 5 నుంచి ప్రారంభమైన నిత్య అన్న ప్రసాద (భిక్ష )కార్యక్రమం 60 రోజులపాటు దిగ్విజయంగాకొనసాగించేందుకు గంప లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అన్నారు. ప్రతిరోజు వివిధ మాల ధారణ స్వాముల కోసం బిక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిరణ్, నవీన్ వారి కుటుంబ సభ్యులు, గురు స్వాములు భీముడు విజయ్, సైదులు, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి,



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) హైదరాబాద్ మాజీ మంత్రి బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గత నాలుగు రోజుల క్రితం మరణించడం జరిగింది.విషయ తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీని వాస్ రెడ్డి వారి నివాసంలో ఫుడ్ కమిషన్ సభ్యులతో కలిసి సత్యనారాయణ చిత్ర పటానికి నివాళులు అర్పించారు కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి తదితరులు పాల్గొన్నారు.

## జై జగన్నాథ్ బొల్లారంలోని శ్రీ జగన్నాథ ఆలయ దర్శనం

### -చేసిన బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, ప్రజా సేవకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బుధవారం హైదరాబాద్, బొల్లారంలోని శ్రీ జగన్నాథ ఆలయాన్ని



సందర్శించారు. ఆయన జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిలను దర్శించుకుని ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మహా ప్రసాదం భక్తులకు స్వయంగా వడ్డించారు. దైవానుగ్రహం, ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవ మార్గంలో ముందుకు సాగుతానని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలను ఆపేయండిబిబి అసలు దోషులను శిక్షించండి.

### నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి.



ఖమ్మం జిల్లా మధిర: లోకల్ గైడ్: మధిర :: పట్టణంలో కామ్రేడ్ సామినేని రామారావు దారుణమైన హత్యకు నిరసనగా మరియు అసలు దోషులు పాతర్లపాడు కాంగ్రెస్ నాయకులు ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోభారీ నిరసన ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ... మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. 74 సంవత్సరాల వయసు గల సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావు గారు ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులే పథకం ప్రకారం హత్య చేయించినట్లు మృతుని భార్య పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని స్వరాజ్యం గారు తమ ఫిర్యాదును నందు పేర్కొనగా కనీసం వారిని స్టేషన్కు పిలిపించి విచారించి వారి ఫోన్ మరియు ఇతర వివరాలు సేకరించలేదు. పైగా కుటుంబ సభ్యులను ఫోనులు ఆధార్ కార్డులు పాన్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు విచారణ పేరుతో సేకరిస్తున్నారు ఈ హత్యను కుటుంబ కలహాల లేదా వ్యక్తిగత ఘర్షణలు కారణంగా జరిగిన హత్యగా చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రామారావు గారి హత్య జరిగి ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ కుటుంబ సభ్యుల విచారణతో పోలీసులు కాలం వెళ్ళదీస్తున్నారు తప్ప రామారావు గారి హత్యకు రాజకీయ కారణాలు తప్ప మరి ఏమీ లేదని పాతరలపాడు గ్రామం ప్రజలంతా ముక్తకంఠంతో చెప్తున్నా బట్టి విక్రమార్క గారి ఆదేశాలు తప్ప వాస్తవాల వైపు పోలీసు కన్నెత్తి చూడకపోవడం వలన అసలైన నేరుస్తున్న పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ కార్యకర్తలను (అలవాల శ్రీనివాసరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు సామినేని రామారావు) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హత్య చేయడం. కేసులను పక్కదారి పట్టించడం తమకు బట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయని విర్రవీగడం సహజంగా మారిపోయాయి దీనిని ఇలానే కొనసాగించడం హత్య రాజకీయాలను ప్రోత్సహించటం తప్ప మరి ఏమి అవుతుందని అన్నారు? సిపిఎం పార్టీ మధిర లినియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా హత్య రాజకీయాలని ప్రోత్సహిస్తున్నారు అని ఆరోపించటం లేదు అని స్పష్టం చేశారు. కానీ సిపిఎం నాయకుల హత్యకు కారణం అయిన ప్రతి ఒక్కరూ బట్టి విక్రమార్క అనుచరులుగా ముందు బాగాన నడవడం అలాంటి వారితో గ్రామ రాజకీయాలు నడిపించడం వాస్తవం కాదా ?అని ప్రశ్నించారు. హంతకులు జైల్లో ఉండాలి కానీ భట్టి విక్రమార్క సహచరులుగా క్యాంప్ ఆఫీస్ చుట్టూ నాయకులుగా చలామణి కావడం ఏమిటని? ప్రశ్నించారు. కాంగ్రెస్ విధానం హత్యలు చేసే వాళ్ళని ప్రోత్సహించడమే అయితే బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పేదలకు అండగా నిలిచే కమ్యూనిస్టు పార్టీలకు హత్యలను దాడులను ఎదుర్కోవడం కష్టమేమీ కాదని అన్నారు. తమకు చట్టంపై గౌరవం ఉందని చట్టరీత్యా నిజమైన హంతకులకు శిక్ష పడేవరకు పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు దివ్వెల వీరయ్య బోనకల్ పార్టీ మండల కార్యదర్శి కీలార్ సురేష్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర మహిళా సంఘం డివిజన్ నాయకులు సునీత ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా



హైదరాబాద్: లోకల్ గైడ్ :హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



బుధవారం..కొల్లూరు డబల్ బెడ్రూమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని.. ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ సిటీ పేరుతో ప్రభుత్వ అన్యాయం ఇంకెన్నాళ్లు రైతులకు ఇచ్చిన హామీలను ఉల్లంఘించిన కాంగ్రెస్ సర్కార్



హైదరాబాద్ నవంబర్ 5 : (లోకల్ గైడ్ ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా ఫార్మసిటీ జీవోను రద్దు చేయాలి రెవిన్యూ రికార్డులు తొలగించిన రైతుల పేర్లు ఆన్లైన్లో ఎక్కించాలని బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం రైతులు పౌర సమాజ ప్రతినిధులు డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లాలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మసిటీ పేరుతో యాచారం కందుకూర్ మండలాల్లో రైతుల మభ్యపెట్టి బెదిరించి 13 వేల ఎకరాల భూమి సేకరించిందని అందులో అత్యధికం దళితుల చేతిలో ఉన్న అసైన్మెంట్ భూములేనని ఆరోపించారు 2023 అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా ఫార్మాసిటీ రద్దు చేస్తామని మాట ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కొద్ది రోజులు ఉండి ఫార్మసీ రద్దు చేస్తున్నామని ప్రకటించారు నేటికి అమలు చేయలేదని సభ్యులు నినాదాలు చేశారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తిగా నమ్మి ఇబ్రహీంపట్నం డివిజన్లో కాంగ్రెస్ గెలవాలని రైతు భాగాలు శ్రమించి శ్రమించి మల్రెడ్డి రంగారెడ్డిని గెలిపించారని ఫార్మాసిటీ రద్దు ప్రకటన రాగానే సంతోషించారు రైతులకు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం ఫార్మాసిటీ జీవో 31ని రద్దు చేయాలని గతంలో చేసిన భూసేకరణ రద్దు చేయాలని రైతులకు వారి భూములపై అన్ని హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఉమెన్ రాష్ట్ర అధ్యక్షురాలు విసంధ్య



డిమాండ్ చేశారు ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ తెలంగాణ పీపుల్స్ జేఏసీ సరస్వతి కవుల కన్నెగంటి రవి తదితరులు డిమాండ్ చేశారు మానవ హక్కుల వేదిక ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక అసోసియేషన్ ఫర్ ప్రొడక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ తదితర ప్రజాసంఘాల విజ్ఞప్తి చేశారు

# అట్టహాసంగా హోటల్ కాకతీయ 369 మినీ బంకెట్ హాల్ ప్రారంభం..

ప్రోపరేటర్ కంచి సూర్యతేజ...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ కరీంనగర్ మెయిన్ రోడ్డులో నిర్వాహకులు ప్రోపరేటర్ కంచి సూర్యతేజ కల్పన దంపతులు నూతన హోటల్ కాకతీయ 369 మినీ బంకెట్ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోపరేటర్ కంచి సూర్యతేజ మీడియాతో మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు,నగర ప్రజలకు శుచి,రుచికరమైన టిఫిన్స్, భోజనం,తండూరి,బిర్యానీచైనీష్,తదితర వంటకాలను నాణ్యతతో వినియోగదారులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచి మాధవి లత,బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణను ఘనంగా సన్మానించిన మధిర ప్రెస్ క్లబ్




ఖమ్మం జిల్లా మధిర: లోకల్ గైడ్ : మానవతా దృక్పథంతో చేసే వారి సేవలు అనిర్వచనీయం అంటూ పలువురీ ప్రశంసలు ఎన్నో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి ఎంతోమంది మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు ఆశ్రయము కల్పిస్తు ప్రమాదవశాత్తు రోడ్డు యాక్సిడెంట్లో గాయపడిన క్షతగాత్రులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉన్న ఆర్కే ఫౌండేషన్. ఎన్నో కష్టాలను అపనిందలను అనుభవిస్తూ అందరికీ అందుబాటులో తమ సేవలను విస్తరిస్తున్న ఆర్కే ఫౌండేషన్ మధిర ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించిన ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణ మానవసేవే మాధవసేవ అంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు మధిర పట్టణంలో నిర్వహిస్తూ ఎక్కడ ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎంతోమంది రైలు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారినీ ముక్కలు ముక్కలు అయిన పురుగులు పట్టిన మృతదేహాలను సైతం తమ బంధువులకు అప్పగించి ఎవరు లేకపోతే స్వయంగా వారే అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ దోర్నాల రామకృష్ణను మధిర ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎంతోమంది అనాథలకు అభాగ్యులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి ఎంతో సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారి సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు అందరికీ ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ .దోర్నాల రామకృష్ణ జ్యోతి అభినందనలు తెలియజేశారు.

## నవీన్ యాదవ్ గెలుపే బీసీల రాజకీయ భవిష్యత్తుకు మలుపు - దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు

బీసీ రాజ్యాధికార సమితి.. పిలుపునిచ్చారు



హైదరాబాద్ నవంబర్ 5 :(లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రధాన పార్టీల నుండి బరిలో నిలిచిన బీసీ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే బీసీల భవిష్యత్ రాజకీయ ఎదుగుదలకు మలుపు అవుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.. ఇందుకోసం అన్ని



బీసీ కులాల నాయకులు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు కోసం స్వచ్ఛందంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..బుధవారం బాగ్ లింగం పల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో నవీన్ యాదవ్ కు మద్దతు కూడ గట్టడానికి నిర్వహించిన ఆంతరంగిక సమావేశంలో పలు జిల్లాల బీసీ నాయకులు పాల్గొన్నారు.. అన్ని జిల్లాల నుండి 500 మంది బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ప్రచార నిమిత్తం గురువారం నుండి జూబ్లీ హిల్స్ లోని 7 డివిజన్లకు చేరుకోని ప్రచారం నిర్వహించనున్నారని దాసు సురేశ్ తెలిపారు.. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ అగ్రవర్ణాల అహంకారానికి బలహీనవర్గాల ఆత్మగౌరవానికి మధ్య జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరుగుతున్నదని వెల్లడించారు.. లక్ష ఓటర్లు ఉన్న ముస్లిం, మెజారిటీ ఓటు బ్యాంకు గా ఉన్న యాదవులు మున్నూరు కాపులు గౌడులు పద్మశాలీలు ముదిరాజులు ఎస్సీలు రజకులు, పెద్ద ఎత్తున తమ ఓటును నవీన్ యాదవ్ కు వేసి బీసీ బిడ్డను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు..రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేళ ఉద్యమాన్ని , బీసీల ఆకాంక్షను గౌరవించి జూబ్లీ హిల్స్ లో బీసీ అభ్యర్థికి కేటాయించిన సీటును గెలిపించుకుంటేనే బీసీల నినాదం, బీసీ ఉద్యమం బలపడుతుందని పేర్కొన్నారు .. అసెంబ్లీలో నవీన్ యాదవ్ రూపంలో బీసీల సంఖ్య, ప్రాతినిధ్యం పెరిగితేనే బీసీ హక్కులు, రిజర్వేషన్లు సాధింపబడతాయన్నారు.బీసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా నవీన్ యాదవును గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం నేడు రాష్ట్రంలోని ప్రతీ బీసీపై ఉందని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ రవి యాదవ్ మరియు వివిధ జిల్లాల బీసీ ప్రముఖులు పాల్గొన్నారు..

## : సంతాన వేణుగోపాల స్వామి పాల

గుట్టపై కార్తీక పౌర్ణమి పూజలు



జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండల గొల్లగూడెం గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుండి దీపారాధనలను వెలిగించి గుడి ని అలంకరించారు అలాగే పరిధిలోని కాకర్ల సమీపంలో ఉన్న స్వయంభు గా వెలసిన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం లో ప్రతి సంవత్సరం లాగానే కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే గుట్ట పైన నాగేంద్ర దేవాలయం ఉండడంతో భక్తులు పుట్టక పాలు పోసి చెవుపోవుకుంటూ కార్యక్రమాలు నిర్వహించి దేవాలయంలో పూజా కార్యక్రమంలో నైవేద్యాలు నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ కే 130 కుల సంఘాలు, 40 బీసీ సంఘాలకు మద్దతు

## బీసీ అభ్యర్థుల గెలుపుతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు బీసీ రాజకీయలకు మలుపు

హైదరాబాద్ నవంబర్ 5 :( లోకల్ గైడ్ ప్రతినిధి) బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు జాజులశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూజూబ్లీహిల్స్ లో




ఆధిపత్య వర్గాలకు, ఆత్మగౌరవ కులాలకు మధ్యన జరుగుతున్న పోటీ ఇది లిరాజకీయ పార్టీలకు అతీతంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండిలిఅని ఆయన పిలుపునిచ్చారుజూబ్లీహిల్స్ ప్రజలకు 130 కుల సంఘాలు, 30 బీసీ సంఘాల పిలుపు రాజకీయ పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా బీసీలను గెలిపించుకుంటేనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతుందని ఈ ఎన్నికలు మూడు పార్టీల మధ్యన కాదని ఇది మూడు కులాల మధ్యన జరిగే ఎన్నికని బడుగుల ఆత్మగౌరవానికి బలిసినోళ్ల ఆధిపత్యానికి, ధర్మానికి అధర్మానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలని ఈ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా రాజకీయ పార్టీల జెండాలను, ఎజెండాలను పక్కనపెట్టి బీసీ అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ కు 130 బీసీ కుల సంఘాలు 40 బీసీ సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ప్రస్తుత ఎన్నికల్లో గెలిపించడం చారిత్రాత్మక సందర్భమని, నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయాలకు మలుపు అని, జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ అభ్యర్థి గెలవడం ద్వారా వచ్చే 2028 సాధారణ ఎన్నికలలో బీసీ అభ్యర్థులే గెలుపు గుర్రాలుగా ఉంటారని, తద్వారా బీసీల రాజ్యాధికారానికి ఈ ఉప ఎన్నిక నాంది పలుకుతుందని ఆయన అన్నారు గతంలో నాగార్జునసాగర్ ఉపఎన్నిక వచ్చిన సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నోముల భగత్ కు పార్టీలకతీతంగా మద్దతు ఇచ్చి బీసీలు గెలిపించారనీ, అలాగే హుజురాబాద్ లో జరిగిన ఉప ఎన్నికలలో కూడా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు రాజకీయ పార్టీల కచ్చితంగా బీసీలంతా మద్దతు ఇచ్చి ఈటల రాజేందర్ గెలుపుకు బీసీలు తోడ్పడ్డారని, ఇప్పుడు కూడా ఇదే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో జరిగే ఉప ఎన్నికలలో రాజకీయ పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ పార్టీలకతీతంగా గెలిపించి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు చరిత్ర సృష్టించాలని ఆయన పిలుపునిచ్చారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బీసీలకు టికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన వారు బీసీల విజ్ఞప్తులను పట్టించుకోకుండా అగ్రకుల అభ్యర్థులకే టికెట్లు కేటాయించారని, గతంలో కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అగ్రకుల అభ్యర్థులే గెలిచారని మొదటిసారిగా జాతీయ పార్టీ నుండి ఒక బీసీకి అవకాశం వచ్చినందున జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు విజ్ఞతతో ఆలోచించి నవీన్ యాదవ్ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు నవీన్ యాదవ్ గెలుపు ద్వారా రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య పెరుగుతుందని తద్వారా మంచి వర్గంలో కూడా బీసీల సంఖ్య పెరుగుతుందని దీనితో పరిపాలనలో బీసీలు రావడం మూలంగా బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని బీసీల ఆత్మగౌరవం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్ లో బిసీలు అందరు పాల్గొని బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు బీసీలంతా ఓటు వేసి గెలిపించి బీసీల రాజకీయ ఐక్యమత్యాన్ని చాటి చెప్పాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో బీసీ ఏ కులాల రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఎంబీసీ సంఘం అధ్యక్షులు వీరస్వామి, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కావుల జగన్నాథం, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్, ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, గంగిరెడ్డుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, చత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర నాయకులు భూదాని సదానందం, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసచారి, మహిళా సంఘం అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, ఎస్సీ ఎస్టీ బీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరసింహ నాయక్, బీసీ నేతలు జాజుల లింగం గౌడ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంతయ్య, కే గోపి, ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే

జూలూరుపాడు రథసారథి

మంగి లాల్ నాయక్ బాటలో మండల నాయకులు




జూలూరుపాడు : లోకల్ గైడ్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల ప్రచారానికై వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆదేశాలను అనుసరిస్తూ మండల అధ్యక్షులు మంగీలాల్ సారధ్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని సంక్షేమ పథకాలే ఎజెండాగా మార్చుకొని అభివృద్ధి వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ లోని ఇంటింటికి ప్రచారం చేసిన వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీ లాల్ నాయక్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మండల యూత్ అధ్యక్షులు కంచర్ల హరీష్ ఓబీసీ మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు) సేవాదళ్ మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ ,రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.

- ఆటో బోల్తా పడి యువకుడి మృతి.
- మరో యువకుడి పరిస్థితి విషమం.
- తాండూరు మండలం చంద్రవంచ గేటు వద్ద ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి ఆటో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో చంద్రవంచ గ్రామానికి చెందిన చింతకాడి దత్తు(15) మృతి చెందగా, మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. ఇది ఇలా ఉంటే...చింతలకాడి జగదీష్, చెలక జగదీష్, కుమ్మరి కాలేషులు తాండూరుకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్నారు. చంద్రవంచ గేటు సమీపంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు రాగానే కరణ్ కోట్ వైపు నుంచి వస్తున్న పల్సర్ బైకును తప్పించబోయి ఆటో బొల్తా కొట్టింది. ఈ క్రమంలో ఆటోలో ఉన్న చింతలకాడి దత్తు అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు గాయపడిన చింతలకాడి జగదీష్ చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు రిఫర్ చేశారు. చెలక జగదీష్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ప్రమాదంలో గాయపడిన కుమ్మరి కాలేష్ ను కుటుంబీకులు తాండూరు పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. మరోవైపు ప్రమాదంలో మృతి చెందిన దత్తును కుటుంబీకులు ఇంటికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దత్తు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆవిర్భావ వేడుకలు రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య1980పంజాబ్ రాష్ట్రంలోని లుథియానా నగరంలో నవంబర్ లో మహాసభలలో ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు నిరంతరం యువత సమస్యలపై పనిచేస్తూ విద్య వైద్యం,ఉద్యోగం,ఉపాధి సామాజిక సమస్యలపై ఉద్యమిస్తు దేశ ఐక్యతకు కృషి చేస్తు దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమంటు దేశంలో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం యువతకు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేసింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి,నిరుద్యోగ భృతిని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్,సభ్యులు చాపిడి శివ,గ్రామ కార్యదర్శి డోంగ్రి గజానంద్,ఉపాధ్యక్షులు క్రిష్ణ,అశోక్ నాయకులు పాల్గొన్నారు.

## సంతాన వేణుగోపాల స్వామి పాల గుట్టపై కార్తీక పౌర్ణమి పూజలు



జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండల గొల్లగూడెం గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుండి దీపారాధనలను వెలిగించి గుడి ని అలంకరించారు అలాగే పరిధిలోని కాకర్ల సమీపంలో ఉన్న స్వయంభు గా వెలసిన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం లో ప్రతి సంవత్సరం లాగానే కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే గుట్ట పైన నాగేంద్ర దేవాలయం ఉండడంతో భక్తులు పుట్టక పాలు పోసి చెవుపోవుకుంటూ కార్యక్రమాలు నిర్వహించి దేవాలయంలో పూజా కార్యక్రమంలో నైవేద్యాలు నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే

జూలూరుపాడు రథసారథి

మంగి లాల్ నాయక్ బాటలో మండల నాయకులు




జూలూరుపాడు : లోకల్ గైడ్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల ప్రచారానికై వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆదేశాలను అనుసరిస్తూ మండల అధ్యక్షులు మంగీలాల్ సారధ్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని సంక్షేమ పథకాలే ఎజెండాగా మార్చుకొని అభివృద్ధి వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ లోని ఇంటింటికి ప్రచారం చేసిన వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీ లాల్ నాయక్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మండల యూత్ అధ్యక్షులు కంచర్ల హరీష్ ఓబీసీ మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు) సేవాదళ్ మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ ,రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్ తెలంగాణ

గురువారం -06- నవంబర్,- 2025

## కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ



కొత్తగూడెం : లోకల్ గైడ్ : కొత్తగూడెం సంస్కృతికం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ ఎస్ ఐ బీ వీ ఆర్ రఘు, పీసీ భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు, చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావులకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

### 7 ఏళ్ళు చేవెళ్ల ఎంపీగా ఉండి

## ఏమి చేశావో చెప్పు...

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రశ్నించిన బి ఆర్ ఎస్ నాయకుడు -కార్తీక్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ( లోకల్ గైడ్ ):మీర్జాగూడ బస్సు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు రోదిస్తుంటే చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాలు మాట్లాడటం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పీ. కార్తీక్ రెడ్డి ధ్వజమెత్తారు. అయన ఇంకిత జ్ఞానం ఉండి మాట్లాడుతున్నరా... అసలు 7 ఏళ్ళు చేవెళ్ల ఎంపీగా ఉన్నది నీవు కదా...? గత గవర్నమెంట్ ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని అనటం సిగ్గుచేటన్నారు. నీవు టి ఆర్ ఎస్ పార్టీ లోనే ఉన్నావుగా, నిత్యం వాళ్ళు చేయలేదు... వీళ్ళు చేయలేదని మాట్లాడటం ఎంత వరకు కరెక్ట్ అని దుయ్యబట్టారు. నీవు ఎంపీగా ఉండి ఒక్కసారైనా ఎన్ జీ టి ని సంప్రదించవా...ఈ రోడ్డు కోసం సీఎం ను ఎప్పుడైనా అడిగవా అని కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఈ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కి ఎన్ని నిధులు తెచ్చావో చెప్పాలన్నారు. ఇంకా ఈ రోడ్డు లో ఎంత మంది ప్రాణాలు పోవాలి... ఎప్పుడు మేల్కొంటారని అసహనం వ్యక్తం చేశారు.

## నిరంతర పట్టుదలతో చదివి గొప్ప స్థానాలకు చేరుకోవాలి



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన రైతు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ - నాగమణి దంపతులు వారి కుటుంబ సభ్యులయిన ఉప్పులూరి సత్యం - ఉప్పులూరి వీర వెంకటలక్ష్మి దంపతులు, శ్రీహరి, కృష్ణార్జున్ రావుల జ్ఞాపకార్థం వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయంకు 50 కేజీల బియ్యంతో పాటు విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడారు. విద్యార్దులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపైనే శ్రద్ద వహించాలని విజ్ఞప్తి చేసారు. చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, చదువుకొని ఉద్యోగం సాదించిన వారు ఉన్నత స్థితిలో ఉన్నారని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని సుస్దిరం చేసుకోవాలని సూచించారు. వనవాసీ కళ్యాణ పరిషత్ సంస్ద స్దాపన గిరిజన విద్యార్దుల అభ్యున్నతి కొరకే ఉన్నదన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని క్రమశిక్షణతో మెలగి సంస్దకు పేరు పత్రిష్టతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్దులకు దాతల సహకారం సైతం మరువలేనిదని అన్నారు. సంస్దకు ప్రభుత్వాల నుండి ఎటువంటి ఆదాయం సమకూరదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని, ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుని దాతలు సహకారమందించడం శుభపరినామమని పేర్కొన్నారు. విద్యార్దులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో స్దిరపడాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, కొమరం భీం విద్యార్ధి నిలయం అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, ఉప కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, లవన్ కుమార్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

## పోడు భూమిలో పనిచేస్తున్న మహిళపై అటవీ అధికారి లైంగిక దాడి?




అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ములకలపల్లి మండల పరిధిలోని గుండాలపాడు పంచాయతీ లోని చలమన్న నగర్ ఆదివాసీ మహిళపై ఫారెస్ట్ ఆఫీసర్ లైంగిక వేధింపుల ఘటన వెలుగులోకి వచ్చింది. పోడు భూమిలో ఒంటరిగా ఉన్న ఓ ఆదివాసీ మహిళను అటవీ శాఖ అధికారి శారీరక సంబంధం కోసం వేధించిన ఘటన స్థానికంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గుండాలపాడు పంచాయతీ పరిధిలో చలమన్ననగర్ బీట్ అధికారిగా పనిచేస్తున్న ఇతడిపై స్థానిక ఆదివాసీ మహిళ గ్రామంలో ఫిర్యాదు చేసింది. కుల సమక్షంలో పెద్ద మనుషులు దృష్టికి రాగా, నిందితుడైన గార్డు ఆ గ్రామానికి రాకుండా రెండు రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. సమీప గ్రామాలకు చెందిన ఆదివాసీ మహిళ తన పోడు భూమిలో పనుల్లో నిమగ్నమై ఉండగా, ఆ ప్రాంతానికి చెందిన అటవీ శాఖ గార్డు ఒంటరితనాన్ని ఆసరాగా తీసుకుని ఆమెను వేధించాడని, అతని ఆగడాల నుంచి తప్పించుకున్న బాధితురాలు సాయంత్రం ఇంటికి చేరుకుని తన భర్తతో ఈ విషయాన్ని చెప్పుకుని కన్నీరుమున్నీరైనట్లు దీంతో ఈ విషయం బయటకు పొక్కినట్లు తెలుస్తుంది. ఆదివాసీ గ్రామస్తులు ఈ దుశ్చర్య పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, వారి సాంప్రదాయ కట్టుబాట్ల ప్రకారం సదరు గార్డు తమ గ్రామానికి వస్తే విషయం అడిగి నిలదీయాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారని, గ్రామస్థులు ఈ ఆగ్రహావేశాల గురించి సమాచారం అందడంతో, గార్డు తన విధుల ప్రాంతానికి రాకుండా దాక్కున్నట్లు సమాచారం. గార్డు ఎప్పుడు వచ్చినా ఆదివాసి కట్టుబాట్ల ప్రకారం న్యాయం జరిపేందుకు, అతని నిర్వాకాన్ని ప్రశ్నించేందుకు గ్రామస్తులు సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. పోడు భూముల వివాదం, అటవీ చట్టాల అమలు పేరుతో అధికారులు ఆదివాసీలను నిరంతరం వేధిస్తున్నారని, మహిళలను టార్గెట్ చేయడం, ఒంటరిగా ఉన్నప్పుడు వేధించడం వంటివి తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో భాగమేనని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికారులు తమపై జులుం ప్రదర్శించినప్పుడు, తిరగబడిన ఆదివాసీ మహిళలపై తప్పుడు కేసులు బనాయించిన ఘటనలు కూడా చాలా ఉన్నాయని ఆదివాసి ప్రజలు ఆరోపిస్తున్నారు. తప్పు చేసిన గార్డుపై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలనీ, ఆదివాసీల హక్కులు, మహిళల భద్రత విషయంలో అటవీ శాఖ సిబ్బందికి నియంత్రణ విధించాలని ఆదివాసీ సంఘాలు కోరుతున్నాయి.

# 11వ జోనల్ మీట్ సన్నాహక సమావేశం జోనల్ మీట్ ను విజయవంతం చేయాలి

- డి సి ఓ సాయి లత,

ప్రిన్సిపల్ రమాదేవి

- అందరూ బాధ్యతతో నిర్వహించాలి - ప్రిన్సిపల్ రమాదేవి



లోకల్ గైడ్ /వికారాబాద్ : సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల శివ రెడ్డి పేట్ (అనంతగిరిపల్లి )లో ఈనెల 6 7 8 వ తేదీలలో జరిగే జోనల్ మీట్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ జోనల్ మీట్ సన్నాహక సమావేశాన్ని ఈరోజు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలో సన్నాహక సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిసిఓ సాయి లత, విచ్చేసి మాట్లాడుతూ మన పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ 11వ జోనల్ మీట్ విద్యార్థుల ఆటల పోటీలను ఎటువంటి ఆటంకాలు లేకుండా విద్యార్థులకు అదేవిధంగా మన వద్దకు విచ్చేసిన అతిథులకు ఉపాధ్యాయ అధ్యాపకులకు పిఈటి టిడిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆటలలో పాల్గొనేటువంటి ఆటగాళ్లకు ఎటువంటి పక్షపాతం చూపించకుండా నిర్వహించాలని డిసిఓ సాయి లత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ మన వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి 11వ జోనల్ మీటిని అందరూ ఐక్యమత్యంగా ఉండి సమన్వయ లోపం లేకుండా అందరి సమన్వయంతో దిగ్విజయంగా నిర్వహించాలని విద్యార్థులకు కల్పించే అన్ని సదుపాయాలలో ఎటువంటి లోటు లేకుండా చూడాలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆహ్లాదకరమైన ఆనందాన్ని అందిస్తూ వారికి కావాల్సిన సౌకర్యాలను అందజేయాలని తెలిపారు ఎక్కడ ఏ సమస్య లేకుండా వారికి కావాల్సిన వనరులను సమకూర్చడానికి ప్రయత్నించాలని వారికి ఎల్లవేళలా మనమందరము అందుబాటులో ఉండాలని అన్నారు ఈ ఆటల వలన విద్యార్థుల యొక్క శారీరక దారుఢ్యం తో పాటు ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యాన్ని పొందడం జరుగుతుంది విద్యార్థుల యొక్క భవిష్యత్తులో కూడా పాటల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కొన్ని సందర్భాలలో జీవితం ఆటలు అనే ప్రామాణికంగా చేసుకొని కొనసాగే అవకాశాలు ఉన్నాయని అన్నారు ఈ ఆటలు అనేవి విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆటలకున్న ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రోత్సహించాలి . ఈ సమావేశంలో ఈ క్రింది విధంగా కమిటీలను ప్రకటించడమైనది1. ఫైనాన్స్ కమిటీ2. టెక్నికల్ కమిటీ 3. డిసిప్లిన్ కమిటీ 4. ఫుడ్ కమిటీ5. ఆకామడేషన్ కమిటీ 6. పబ్లిసిటీ అండ్ ప్రెస్ కమిటీ 7. వాటర్ అండ్ ఎలక్ట్రిషన్ కమిటీ8. కల్చరల్ కమిటీ9. ఇన్విటేషన్ కమిటీ 10. పర్చేసింగ్ కమిటీ 11. హెల్త్ అండ్ శానిటేషన్ కమిటీ12. జ్యూరీ అండ్ అపిల్ కమిటీ13. రిసెప్షన్ అండ్ హాస్పిటల్ కమిటీ 14. స్టేజ్ డెకరేషన్ స్టేజ్ డెకరేషన్ అండ్ ఇనాగరల్ అండ్ క్లోజింగ్ సెర్మనీ కమిటీ15. కల్చరల్ కమిటీ తదితర కమిటీలను ప్రకటించడమైనది ఈ సమావేశంలో ఈ జోనల్ మీట్ లో సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు థామస్ రెడ్డి పరిగి, శ్రీరామ్ శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ జేజే ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహారావు, రాందాస్ కొడంగల్, కొందుర్గు, అశోక్ పెద్దముల్ ,ఉపాధ్యాయ అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## నీట మునిగిన కాలనీ ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పరుగులు పెడుతున్న మున్సిపల్ యంత్రాంగం.గత వారం రోజులుగా ప్రఖ్యాత దినపత్రికలో ప్రచురిస్తున్న వరంగల్ ముఖ్యంగా



రామన్నపేట అట్టడుగు వర్గాలను నివసించే ప్రాంతమైన ఎన్టీఆర్ నగర్ సుందరయ్య నగర్వివిధ ప్రాంతాలైన ప్రజలు ఇల్లు భవంతులు కూడా నీట మునిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి ప్రస్తుతం మనం చూస్తున్నాం. దీనిపై స్పందిస్తూ వివిధ పత్రికలు కారణాలు కూడా చూపిస్తూ సంభాష పరిష్కారం దిశలో కొద్దిగా అయినా సూచన చేస్తున్నారు. వారిని మనం అభినందించక తప్పదు. కానీ ఇక్కడ అధికార యంత్రాంగం చొరవ తీసుకొని అతి తొందరలో వారికి ఉరుట కలిగిస్తూ ప్రజలను వారు వారి స్థానంలో ఉండేటట్టుగా చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అభిప్రాయపడుతున్నాము. కనీసం మానవతా దృక్పథంతో నేను ఆలోచించి చిన్నపిల్లలు వృద్ధులు అంగవైకల్యం గలవారు కనీసం పరిస్థితుల్లో ఉన్నటువంటి ఎంతోమంది వృద్ధులు రెక్కడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజలు వీరందరికీ ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వంపై రాజకీయ నాయకులు పై సంబంధిత అధికారులపై ఉంది అన్నారు. మళ్లీ ఇటువంటి ఘటన పునరావృత్తి కాగుండా దీనిపై రోజు ప్రచురిస్తూ ప్రత్యక్షంగా ఫోటోలను ప్రచురిస్తూ చేస్తున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి విలేకరులకు మాప్రత్యేక ధన్యవాదములు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సందర్భం జరగ కుండా చూడాలని మనవి చేస్తూన్నం..వరంగల్ ప్రజల శ్రేయోభిలాషి,డాక్టర్. ఏ .రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్నపేట్ వరంగల్. సెల్.8340892985.

## శివరాంపల్లి లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### తెల్లవారుజాము నుండి భారీ ఎత్తున భక్తుల సంఖ్య

### ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు కిటకిటలాడాయి.తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో పూర్వం నుంచి పురాతనమైనది ఆంజనేయస్వామి ఇక్కడ విరజిల్లుతున్నారని చెప్పుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిని గ్రామ పెద్దలు ప్రజా పొదుపు సంఘం ప్రతినిధులు కలిసి పునర్మించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని మొట్టమొదటిగా అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్టాపన ఈ ప్రాంతంలోనే జరిగిందని, అందువలన ఆలయానికి ప్రత్యేక గుర్తింపు కూడా ఉందన్నారు. దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఇక్కడ అయ్యప్ప మాల ధరిస్తారని చెప్పుకొచ్చారు.. ఈరోజు హనుమాన్ ఆలయంలో చిన్నారులు భరత నాట్యం చేస్తూ వచ్చిన భక్తులను సంతోషపరచుతూ అలాగే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బోరబండలో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..



హైదరాబాద్ నవంబర్ 5 :(లోకల్ గైడ్, ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఫీరోజ్ ఇతర కీలక నాయకులు..జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి పనులు, రాష్ట్రంలో ప్రజా పాలనకు మార్గదర్శకుడైన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ఆకర్షితులైన బోరబండ ప్రాంతానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు..బోరబండ సాయిబాబా నగర్‌కు చెందిన ఫీరోజ్, అక్బర్, బసవరాజు, కేశవులు, రావుఫ్ తదితర నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు , జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కొత్తగా చేరిన నాయకులను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు..ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లో రూ.150 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రాంత రూపురేఖలను మార్చేస్తున్నాయి. ఈ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండేందుకు ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం..ఈ కార్యక్రమం లో బోరబండ స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. కార్యకర్తలు..మహిళలు.. తదితరులు..పాల్గొన్నారు.

## 51.9 కేజీల గంజాయి పట్టివేత ముగ్గురిపై టనమోదు - ఇద్దరు అరెస్ట్

బూర్గంపాడు : లోకల్ గైడ్ :ఒరిస్సా నుంచి గంజాయి కేరళాకు కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది కలిసి భద్రాచలం కూనవరం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నారు. కారు ఇంజన్లో తనిఖీలు నిర్వహించగా గంజాయి పాకెట్లు కనిపించాయి. లభించిన గంజాయి పాకెట్లను తూకం వేయగా 51.9 నైన్ కేజీల గంజాయిగా ఉంది. పట్టుకున్న గంజాయి విలువ రూ 26 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. గంజాయితో పాటు కారు ఒక బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కేరళకు చెందినటువంటి జకారియా పర్యాల్, నసిర పూర్తియా వేట్టల్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో కందుల రవి సూర్యాపేటకు చెందిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశారు ఇతను పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను గంజాయిని కార్లను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ సిఐ కి అప్పగించారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ ఖాసీం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గంజాయిని పట్టుకున్నట్లు ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ గణేష్ తెలిపారు. ఈ కేసును కరం చంద్ ఏఈ ఎస్ దర్యాప్తు నిర్వహించనున్నారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బందిని, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ కాసిం అభినందించారు.

## అన్నం సేవా ఫౌండేషన్ లో అఖండ హరినామ సంకీర్తనపరులు 25 మందికి మరియు అన్నం శ్రీనివాసరావుకు ఘన సన్మానం



ఖమ్మం : లోకల్ గైడ్ :ఖమ్మం : కార్తీక పౌర్ణమి పర్వదినము అన్నం శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా శ్రీశ్రీశ్రీ అవధూతేద్ర భక్తమండలి సమాజం శ్రీ మాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం అధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అఖండ



హరినామ సంకీర్తనపరులు 25 మందిని మరియు అన్నం శ్రీనివాసరావును ఘన సన్మానించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా , పోతుగంటి వెంకటేశ్వర్లు , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు .

## ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్ ప్రారంభించిన వరంగల్ చక్రి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కిషన్ పుర పోలీసు హెడ్ క్వార్టర్స్ ఎదురుగా గల జీఎంఆర్ కాంప్లెక్స్ 4 వ అంతస్థులో నిర్వాహకులు ప్రోపరేటర్ న్యాలమడుగుల వినయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ చక్రి బుధవారం రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రోపరేటర్ న్యాలమడుగుల వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వరంగల్ పట్టణంలో యువతీ యువకులు జరుపుకోనే బర్త్ డే పార్టీలను,మ్యారేజ్ డేస్ పార్టీలను నూతనంగా ప్రారంభించిన ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్స్ ఖుషి,హ్యాపీడేస్ రూమ్స్ లో ఆనందంగా జరుపుకోవాలని కోరారు.ప్రారంభోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్లు,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రోపరేటర్ వినయ్ కుమార్ తెలిపారు.

# ఎమ్మెల్యే అమిలినేనికి కృతజ్ఞతలు తెలిపిన కార్యకర్త కుటుంబం

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల సాయం



కళ్యాణదుర్గం గోవిందు నవంబర్ 5:అనంతపురం జిల్లా కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ధనుంజయ 9 నెలల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందాడు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటం వలన ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షల రూపాయలు నామిని అయిన భార్య అనితకు ఇవ్వడం జరిగింది. తమకు ఆర్థిక సాయం తెలుగుదేశం పార్టీ నుంచి త్వరగా రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

# నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకోండి.. ధర్మతేజ



కళ్యాణదుర్గం :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పర్యటనను విజయవంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఈ రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని టీడీపీ నాయకులకు దేవినేని ధర్మతేజ దిశా నిర్దేశం చేశారు. నేడు శెట్టూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు టీ ఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, నగేష్ యాదవ్, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో దేవినేని ధర్మతేజ సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 08న కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్న కనకదాసు జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలకు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చేలా చేసి లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ నాయకుడు ధర్మతేజ తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యురాలు మృతి.

## నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు.



కళ్యాణదుర్గం గోవిందు నవంబర్ 5:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోస్ట్ రామకృష్ణ తల్లి ఓబులమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు ఆమెభౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి,జడ్పీటీసీ మంజునాథ్, వైస్ ఎంపీపీ కిష్టప్ప,తిప్పేస్వామి, వీరాంజనేయులు, మహాబలి, వీరభద్రప్ప, రంగనాథ్ శెట్టి, ఆదిశేషు, గోపాల్ రెడ్డి, తంజిల్, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం విషయంలో అధికారులు సవితి ప్రేమ వీడండి..

## అంబేద్కర్ భవన సాధన దళిత బహుజన జేఏసీ..



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారులు సవితి ప్రేమ వీడి తక్షణమే ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే విధంగా భవనిర్మాణ పనులను పూనుకోవాలని అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ దళిత బహుజన జెఏసి కన్వీనర్ నరసప్ప సుమల చార్లెస్ మరియు దళిత బహుజన జేఏసీ చైర్మన్ గడ్డం నాగేంద్ర మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డిప్యూటీ తహసిల్దార్ వీరేంద్ర గౌడ్ కు రిప్రజెంటేషన్ ఇస్తూ.. నాయకులు మాట్లాడుతూ ఆ స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలన్నారు, అక్కడ రేకుల షెడ్లు వేసుకొని ఐరన్ ప్లాట్ లను నడుపుతున్న నిర్వాహకులు ప్రైవేటు వ్యక్తులకు రెంట్లు ఇస్తున్నారని , తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ఆ రెంటు వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకొవాలన్నారు, స్థల నిర్మాణ విషయంలో కాలయాపన చేస్తే రాడికల్ ఉద్యమాలకు పూనుకుంటామని దాన్ని ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబేద్కర్ భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఇతర వ్యక్తులు షాపులు గాని ఇటువంటివి వేసుకోకుండా అన్నాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నాయకులు తెలియజేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా దళిత బహుజన జేఏసీ తరపున దశల వారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీర్తన సింగ్, భీమన్న, ప్రసన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మరింత వేగంగా విద్యుత్ స్థంబాలు మార్చండి..ఎమ్మెల్యే అమిలినేని

## రేపటి లోగా పనులు పూర్తి చేసి.. సభా వేదిక పనులు మొదలు చేయాలి



గోవిందు నవంబర్ 5:కనకదాస సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్, గాంధీ చౌక్, టీ సర్కిల్, అంబెద్కర్ విగ్రహం, రింగ్ రోడ్ వరకు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న భక్త కనకదాసు జయంతి, కళ్యాణదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటన కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆర్డీఓ, డీఎస్పీ, విద్యుత్ ఎస్ ఈ, మున్సిపల్ కమీషనర్ వివిధ శాఖల అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పరిశీలించారు. పర్యటనకు రెండు రోజులే ఉన్నాయని విద్యుత్ అధికారులు నేడు స్థంబాల మార్పు, విద్యుత్ లైన్లు ఏర్పాటు పూర్తి చేయాలని, అలాగే రోడ్డు పక్కన ఉన్న మట్టి చదును చేసి ఎక్కడా కూడా గోతులు లేకుండా చూడాలని, పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనకదాస సర్కిల్ నుంచి పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో బండ్లు, ఇతర వాహనాలు నిలబడకుండా చూడాలని ఏర్పాట్లన్ని పకడ్బందిగా చేయాలని ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు.ముఖ్యంగా కనకదాస సర్కిల్లో పనులు వేగంగా చెపట్టాలని సభా వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు..

# కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టిసీమ పెర్రి రేవు వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసిన ఎస్ఐ పవన్ కుమార్..




పంచ క్షేత్రాలలో ఒకటైన పోలవరం మండలం పట్టిసీమ గోదావరి మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి రోజు ఆలయానికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలవరం ఎస్సై పవన్ కుమార్ ముందస్తు చర్యల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. సిఐ బాల సురేష్ బాబు పర్యవేక్షణలో బుధవారం సిబ్బందితో కలిసి ఎస్ఐ పవన్ కుమార్ లాంచీ పై ఆలయానికి వెళ్లే భక్తులు ప్రతి ఒక్కరూ లైఫ్ జాకెట్లు ధరించాలని లాంచీ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు క్యూలైన్ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు నదిలోకి దిగకుండా, లాంచి ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తొక్కేసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్తీక పౌర్ణమి రోజు భక్తులు రాకపోకలు సాగించేందుకుఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా ఉండే విధంగా రెండు లాంచీలను ఏర్పాటు చేశారు.దాంతోభక్తులు లాంచి కోసం రేవు వద్ద వేచి ఉండవలసిన పరిస్థితి లేదని పెర్రి రేవు వద్ద పోలీస్ అధికారులు చేసిన ఏర్పాట్లు వారి సూచనలతో ప్రశాంతంగా లాంచీ ప్రయాణం సాగిందని కనులారా పరమశివుని దర్శించుకుని మనసారా పూజించుకున్నామని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలు తెలిపారు.

# దైవ సన్నిధిలో ఘనంగా మాడుతూరి యోక్షతశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలు ..



తమ మొదటి కుమార్తె మడుతూరి యోక్షిత శ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలు శివాలయములోని దైవ సన్నిధిలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మడుతూరి చందు బాబు, కావ్య దంపతులు అన్నారు.మడుతూరి యోక్షిత శ్రీ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చందు బాబు, కావ్య దంపతులు పరమశివునికి ప్రత్యేక పూజలు చేసి తమ కూతుర్ని ఆశీర్వదించాలని పరమేశ్వరుని వేడుకున్నారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.సందర్భంగా పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ మొదటి కూతురు మొదటి పుట్టినరోజు దైవ సన్నిధిలో జరుపుకోవడం అదికూడా కార్తీక మాసంలో శివాలయంలో జరుపుకోవడం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందని తమ కూతురు పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడంతో పరమేశ్వని అనుగ్రహం తో పాటు వృద్ధులకు, వికలాంగుల ఆశీస్సులు పొందామని అన్నారు. ఈ సందర్భంగామడుతూరి యోక్ష శ్రీ కి తాతయ్య మడుతూరి శ్రీనివాసరావు, నానమ్మ మడుతూరి వేణి, తల్లితండ్రులు మడుతూరి చందు బాబు, కావ్య, తాతయ్య అయినపర్తి బుజ్జి,అమ్మమ్మ ,కుటుంబ సభ్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మత్స్యకార కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన తహసిల్దార్ సాయిరాజు



)మొంథ తుఫాన్ ప్రభావంతో పోలవరం మండలంలో కొన్ని రోజులు జీవనాధారం కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అందించిన బియ్యం నిత్యవసర సరుకులను పోలవరం తహసిల్దార్ సాయిరాజు బుధవారం అందజేశారు.అనంతరం మండలంలో పలు రేషన్ దుకాణాలనుసందర్శించి ప్రభుత్వం ఉచితంగా అందించిన సరుకులను మత్స్యకారులకు అందజేయాలని రేషన్ డీలర్లకు సూచించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతోరేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందించిన నిత్యవసర సరుకులు ఒక్కో కుటుంబానికి 50 కేజీలు బియ్యం, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిపాయలు ,కేజీ బంగాళదుంపలు చొప్పున 346 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి రాజు, సి ఎస్ డి టి , వీఆర్వో గాంధీ, రేషన్ డీలర్లు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండలో ఘనంగా ఏపీ డబ్ల్యూ జెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం...



నియోజవర్గమైన పత్తికొండలో ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శారద వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఏపీ డబ్ల్యూ జెఎఫ్ నిరంతరము జర్నలిస్టుల కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడేషన్ ఇవ్వడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో అక్రిడేషన్ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి డబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు చిన్నారెడ్డి, కార్యదర్శి రాముడు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కూటమీ ప్రభుత్వం సంస్కరణలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ఫేస్ టూ లో ఉన్న...... మండల రిసోర్స్ కోఆర్డినేటర్లను పంచాయతీ కార్యదర్శులుగా చేయాండిఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్

## చాలీ చాలని జీతాలతో అగచాట్లు పడుతున్న మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు

స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్లుగా అప్కోస్ ద్వారా పని చేయు చున్నాము. మండల స్థాయిలో 2010 సంవత్సరం లో సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్లు గా అప్పట్లో నియమించడం జరిగినది. అప్పటి నుండి 2018 సం.మార్చి వరకు షుమారుగా 9 సంవత్సరములు సాక్షర భారత్ లో పనిచేసినందున ఆ 9 సంవత్సరముల అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని స్వచ్ఛ అంధ్రా కార్పోరేషన్ లో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్లు గా 466 మందిని తీసుకొన్నారు. అప్పటి నుంచి మండల స్థాయిలో క్రమం తప్పకుండ మా విధులను నిర్వర్తిస్తూ మాకు అప్పగించిన పనిని ఎంతో నియమ నిబద్ధతల తో పని చేయుచున్నాము. ప్రస్తుతము తమ శాఖలో ఎంతో ప్రతిస్టాత్మకమైన ఎస్ డబ్ల్యూ పిసి షెడ్స్ పర్యవేక్షణ మరియు పారిశుధ్యం నిర్వహణ కూడా మండల స్థాయిలో మేమే చూసుకొను చున్నాము. మండల స్థాయిలో ఎంపీడీవో మరియు ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) శాఖ వారి ఆదేశములను కూడా తూ.చా తప్పకుండా పాటిస్తున్నాము. అప్పటిలో మమ్ములను అప్కోస్ ద్వారా నియమించి నందున ఆన్లైన్ నందు ( మండల రిసోర్స్ కోఆర్డినేటర్)చూపించడం జరుగుచున్నది . అందుల కు గాను మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా భావించుట వలన మాకు కూటమి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పధకాలు(తల్లికివందనం,అన్నదాతసుఖీభవ,గ్యాస్ సబ్సిడీ,పిల్లల ఫీజు రీయింబర్స్మెంట్, యస్.సి. లకు ఇచ్చే ఉచిత కరెంట్ 200 యూనిట్లు మొదలగునవి కూడా పొందుటకు నోచుకోలేక పోవు చున్నాము .

అప్పటి ఉత్తర్వులు మేరకు మాకు కేటాయించిన రూ.11,342/- జీతము మాత్రమే పొందుచూ కుటంబం గడవటం కుడా చాల కష్ట మైన పరిస్థితి లో ఉండి కుడా గత ప్రభుత్వం వారు ఇచ్చిన అతి తక్కువ జీతముతో మేము ఎంతో కష్టపడి పని చేసుకొంటూ కనీసం లో కనీసం ఏవైనా సంక్షేమ పధకాలైన వస్తాయి అని ఆశపడితే అవి కూడా రాని పరిస్థితిలో ఉన్నందున ఎంతో డిప్రెషన్ కు లోనై జీవితాన్ని గడుపు కొనుచున్నాము . మాతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయములలో పనిచేసే కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పధకాలు వర్తిస్తూనే ఉన్నాయి కానీ మాకు సంక్షేమ పధకాలు వర్తించక పోవటం చాల భాధాకరం గా వున్నది . మాకు కూడా సంక్షేమ పధకాలు వర్తించే విధముగా చేసి మాకు తగు న్యాయము చేయవలసిందిగా తమను కోరుచున్నాము.

1. ఎం టి ఎస్:- (మినిమం టైం స్కేల్ ). అవకాశము కల్పించవలయును2. మండలములో ప్రతి గ్రామ పంచాయితీలో పారిశుధ్యం నిర్వహణ మరియు ఎస్ డబ్ల్యూ పి సి షెడ్స్ పర్యవేక్షణ చేయుచున్నాము. కావున ట్రావిల్లింగ్ అలవెన్స్ రూ.2000/- ఇప్పించుటకు అవకాశము కల్పించవలయును 3. పంచాయతీ రాజ్ శాఖలో నూతన సంస్కరణలలో భాగంగా ఎం ఆర్ సి లను కుడా భాగస్వాముల గాను పంచాయతీ కార్యదర్శులుగా ఉత్తర్వులు జారీ చేయవసినదిగా కోరుచున్నాముకావున మండల స్థాయిలో 13 సంవత్సరం ల సర్వీసు తో ఎం ఆర్ సి లుగా పని చేయుచున్న మా ఉద్యోగులకు గత ప్రభుత్యం తీసుకున్న నిర్ణయాలకు పూర్తిగా నిరాశకు లోనైన మావంటి బడుగు జీవులకు ఈ కూటమి ప్రభుత్యం లో మీరున్నరనే అనే ధైర్యం మరియు మాకు అండగా ఉంటారనే భరోసా తో మా 466 కుటుంబాలు చేతులెత్తి ప్రార్దిస్తూ పైన తెల్పిన అంశములు నిశితముగా పరిశిలించి మా యొక్క అనుభవము గుర్తించి న్యాయము చేయగలరు.




అదే స్తాయిలో పని చేస్తున్న మాకు మాత్రమే గత మూడు సంవత్సరములుగా తమరి శాఖ అయిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి లో భాగమైన స్వచ్ఛ అంధ్రా కార్పోరేషన్ లో

## వాహనాలకు ఫిట్నెస్ తప్పనిసరి..

ఎస్సై మల్లికార్జున..



మండల పరిధిలోని జొన్నగిరి ప్రాంతాల్లో ఆటో డ్రైవర్ల కి రోడ్డు ప్రమాదాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది .పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని .మద్యం తాగి వాహనాలు నడపరాదని .సరైన పత్రాలు కలిగి ఉండాలని .డిఫెన్సివ్ డ్రైవింగ్ పైన అవగాహన కలిగి ఉండాలని నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఆటో డ్రైవర్లతో పాటు జొన్నగిరి పోలీసులు రంగస్వామి, జయన్న మరియు గ్రామ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జయరాం, హెూటల్ మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..హెచ్ఎం తిప్పయ్య..



).మండల కేంద్రమైన నోవి హై స్కూల్ తుగ్గలి లో బుధవారం,ఉత్తమ ఉపాధ్యాయులకుఘనంగా సన్మాన కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుగ్గలి ఎంఈఓ రమా వెంకటేశ్వర గౌడ్, మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీమతి జి వినుత, ఉత్తమ జిల్లా ఏ చంద్రమోహన్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం మారుతి,శ్రీ రమా వెంకటేశ్వర్లు, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు,వారు మాట్లాడుతూ, అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే మా దేయమని వారు అన్నారు. నో వి హై స్కూల్ హెడ్మాస్టర్ తిప్పయ్య చే గురువులకు మనసారా ఘనంగా సన్మానించుకునే అవకాశం లభించింద తెలిపారు. సన్మానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా గీతా ఆశ్రమంలో హెూమాలు, అన్నదాన కార్యక్రమం..

ఆశ్రమం కమిటీ ప్రెసిడెంట్ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు..



పోలవరం మండలం పట్టిసీమ శ్రీ రామకృష్ణ గీతాశ్రమంలో కార్తీకమాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆశ్రమం కమిటీ ప్రెసిడెంట్ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం వేద పండితులచే శ్రీ లక్ష్మీ గణపతి హెూమం, గీతా పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమం ప్రాంగణంలోభారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టిసీమ పరిసర గ్రామాల నుంచి వందలాదిమంది భక్తులు పాల్గొనిఅన్నప్రసాదాలు స్వీకరించినట్లు ఆశ్రమం కమిటీ ప్రెసిడెంట్ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు.శ్రీ రామకృష్ణ గీతాశ్రమంను అభివృద్ధి చేసేందుకు కమిటీ సభ్యులతో కలిసి తమ వంతు కృషి చేస్తానని తెలగంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి దీపం కుందులు బహుకరించిన ముంగిన కొండ..



)పోలవరం మండలం బోడిగూడెం గ్రామంలో పారిజాత గిరిపై వెలసియున్న శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోలవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ ( కొండ) ,ఆయన కుమారుడు పృథ్వి కుమార్ 25వేలు రూపాయలు విలువగల దీపారాధన కుందులను బహుకరించారు. ఆ కుందులను స్వామివారి ముందు ఉంచి దీపారాధన చేసి స్వామివారి ని దర్శించుకున్నారు.వారి వెంట పోలవరం పెదరామాలయం అయ్యప్ప పీఠం స్వాములు పాల్గొన్నారు..

## చిలకలూరిపేట జన సేన నాయకుడు (సైనికుడు ) రాజారమేష్ ని పరామర్శించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.......



చిలకలూరిపేట: నవంబర్- జనసేన పార్టీని అభివృద్ధిలో నడిపించుటకు చిలకలూరిపేట గడ్డపై పార్టీని నిలబెట్టి తమకంటూ ఒక స్థానం ఉంది అని నిరూపించిన ఏకైక జన సైనికుడు ,మంచి మనిషి అందరివాడు మనలో ఒక్కడుగా మనతో నిత్యం కలిసి తిరిగే మన స్నేహితుడు ఆప్తుడు మిత్రులు జనసేనపార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజారమేష్ వారి తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. నరసరావుపేట ఎంపీ, టీడీపీ పార్లమెంట్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు పండరీపురములో నివాసముంటున్నా రాజారమేష్ ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీ లావుతో పాటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు పరామర్శించారు



## ఘనంగాజ్వాల తోరణ ఉత్సవం.... ఈవో రెబ్బ వీరయ్య.. చైర్మన్ పారా రవికుమార్..



మద్దికేర మద్దికేర మండల పరిధిలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం పెరవలి గ్రామ లో బుధవారం ఘనంగా జ్వాలా తోరణం మహెూత్సవం జరిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయంత్రం ఆరు



గంటల నుండి శ్రీ స్వామివారి గరుడవాహన సేవ పల్లకి ప్రాకారోత్సవం మరియు జ్వాలా తోరణం ఉత్సవము కన్నులు ఉందిగా భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులంతా స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త పారా విశ్వనాథ్, ప్రధాన అర్చకులు రంగనాథ ఆచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు.ఆలయ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల నివాసాల్లో వసతుల కల్పన కోసం అటవీ శాఖ అనుమతులు పొందండి

: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



నరసరావు పేట: పీఎం జన్ మన్ పథకం ద్వారా చెంచుల నివాసాల్లో 11 రకాల మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు అటవీ శాఖ నుంచి అనుమతులు పొందాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పీఎం జన్ మన్ పథకంపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అటవీ ప్రాంతాల్లో తాగు నీటి పైప్ లైన్లు, మొబైల్ టవర్లు వంటి నిర్మాణాలకోసం అనుమతులు పొందే విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే మంజూరైన 763 ఇళ్ల నిర్మాణాలను మార్చి నాటికి పూర్తి చేసి తాగు నీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. 15 రోజుల్లోగా చెంచుల నివాసాల్లో సర్వే చేసి ఇళ్లు లేని కుటుంబాలు, తాగు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలన్నారు. పీఎం జన్ మన్ కు కొనసాగింపుగా అమలు చేయనున్న డీఏ జువా (ధర్తీ అబా జన్ బాగీదారీ అభియాన్) పథకంలో భాగంగా గిరిజన నివాస ప్రాంతాల్లో 25 రకాల వసతుల కల్పన కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీఓలు అన్ని శాఖలతో కమిటీ నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివ ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీలో జిల్లాలో ప్రథమ స్థానంలో భాష్యం విద్యార్థులు

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పోలీస్ శాఖ మహిళలు మరియు పిల్లలపై లైంగిక దుర్వినియోగం నుండి రక్షించుకోవడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై పోలీస్ శాఖ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఎమ్మిగనూరు భాష్యం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళలు పిల్లల భద్రతపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. 9వ తరగతి చదువుతున్న ఆనియ మెహక్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. బుధవారం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు మరియు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి లు సర్టిఫికెట్లు అందచేస్తూ, అభినందించారు. అదేవిధంగా సిఐ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని నేటి బాలులే రేపటి పౌరులని అన్నారు. అదేవిధంగా భాష్యం జెడ్ఈవో మాచాని కవిత మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి వ్యాసరచన పోటీలు పెట్టి విద్యార్థులను అభినందించినందుకు చాలా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగరాజ్, హెచ్ఎం అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఖాసిం, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.







## తుగ్గలి తెదేపా మండలాధ్యక్షుడు ఘనంగా సన్మానించిన.

తెదేపా యువ నాయకులు మల్లికార్జున..

పత్తికొండ తెదేపా పార్టీ కార్యాలయంలో నూతనంగా తుగ్గలి మండల కన్వీనర్ గా ఆర్ తిరుపాల్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను శాల్వా పూలమాలలతో నూతన తెదేపా మండల అధ్యక్షున్ని, ఉపాధ్యక్షుడిని వెంకట్రామ్ చౌదరి, ఎడవల్లి తిమ్మప్ప,ని తెదేపా యువ నాయకులు మల్లికార్జున సన్మానించారు. వారు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసి పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు కచ్చితంగా లభిస్తాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగస్వామి,చంద్రమోహన్,తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో అర్హత సాధించిన చిలకలూరిపేట పట్టణ కాకతీయ రిపోర్టర్ కుమార్తెలు కె లత కె లేఖన



గేమ్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయిలో సాయి వికాస్ స్కూల్ విద్యార్థులు చెస్ విభాగంలో అండర్ 17 కొర్నెపాటి లేఖన, కొర్నెపాటి లత అను విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అర్హత సాధించి ఉండగా మీడియా మిత్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు మీరు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి అలాగే వారి చదివే విద్యాసంస్థలు కూడా మంచి ఘనత తీసుకురావాలని ఇంకా భవిష్యత్తులో మునుముందు ఎన్నో పథకాలు బహుమతులు సాధించాలని కోరుచున్నారు

## ఎమ్మెల్యే పాశిం ఆదేశాలతో జిల్లాస్థాయి క్రీడా పోర్టికల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన

టిడిపి మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేలు కుమార్,

నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం లు



: తిరుపతి జి ల్లా గూడూరు అల్లూరు ఆది శే షారెడ్డి ప్రభుత్వ స్టేడియం లో గత రెండు రోజులుగా జరుగు తున్న 14 నుండి 17 సంవత్స రాల బాల, బాలికల క్రీడాపోటీ లలో గూడూరు డివిజన్ లోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు,బాలయ పల్లి, దక్కిలి మండలాలనుండి నెల్లూరు లో జరిగే జిల్లా స్థాయి



క్రీడపోటీలకు ఎంపికై నెల్లూరు వెళు తున్న ప్రభుత్వ పాఠశాల ల క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధయుల ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియచేసేందుకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు ఎ మ్మెల్యే ప్రతినిధులుగా మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అ బ్దుల్ రహీం లు పాల్గొని, జిల్లా, రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనప రచి గూడూరు డివిజన్ కు మంచిపేరు తెచ్చేవిధం గా రా ణించాలని ఎమ్మెల్యే డాక్టర్ పా శిం సునీల్ కుమార్ తరపున, గూడూరు డివిజన్ తరపున, తెలుగు దేశం పార్టీ తరపున క్రీడాకారులైన బాల బాలికల ను ఆశీర్వాదించి, శుభాకాం క్షలు తెలియ చేయడం జరిగిం ది.ఈ కార్యక్రమం లోసీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం, కరీముల్లా, రమే ష్, జిల్లా స్థాయి లో ఎంపికైన గూడూరు డివిజన్ క్రీడాకారు లు, వ్యాయామ ఉపాధ్యాయి ని, ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.

## నవంబర్ 7వ తేది న "సోషలిస్టు విప్లవ దినోత్సవాన్ని" జయప్రదం చేయండి : సి.పి.ఐ "ఎం"



తిరుపతి జిల్లా, గూ దూరు.. నవంబర్ 7వ తేదీన "సోష లిస్ట్ విప్లవ దినోత్సవాన్ని" జయప్రదం చేయాల్సిందిగా తిరుపతి జిల్లా గూ దూరు లోని సి.పి.ఎం.సి.ఐ.టి.యు, కెవిపిఎస్,ప్రజా సంఘాల నాయకు లు ఆధ్వర్యంలో బుధవారం కరప త్రాలు నుమాయాబజార్,వివేకానంద రోడ్డు, ముత్యాల పేట,ఎన్టీఆర్ కాంప్లె క్స్, గాంధీ మున్సిపల్ బిల్డింగ్స్, రైతు బజార్,రాజా వీధి, ప్రజల నివాసాలు ఉంటున్న ప్రాంతా. ల లో ప్రధాన కూ డళ్ళలో కర పత్రాలు పంపిణీ చేయ డం జరిగింది. అనంతరం నాయకు లు మాట్లాడుతూ రైతులు, కూలీలు పొలాల్లో, కార్మికులు ఫ్యాక్టరీల్లో, ఉ ద్యోగులు ఆఫీసు ల్లో కష్టపడి శ్రమ చేస్తేనే మన సమాజం నడుస్తోందని, మన అందరి అవసరాలూ ఆ శ్రమ ద్వారానే తీరు తున్నాయని, కానీ ఇప్పుడు ఆ శ్రమ పట్ల గౌరవం చూప కపోగా కష్టాన్ని చులకనగా చూసే ధోరణి సమాజం లో ఎక్కువ గా నడు స్తోందని, రైతుల నుండి భూముల్ని, ఆదివాసుల నుండి అడవిని బలవం తంగా లాక్కుంటున్నారని, కోట్లాది మంది శ్రమ జీవులకేమో పేదరికం. నిరుద్యోగం చుట్టు ముడుతు. న్నా యని, పేదలు భారంగా బతుకులు లాక్కొస్తున్నారని, వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ విప్లవ దినో త్సవ స్ఫూ ర్తితో 'సోషలిజం – మాన ప్రాంతాల్లో వ వికా సం' అంశంపై సి. పి. ఐ"ఎం" రా ష్ట్ర కార్యదర్శి కామ్రేడ్. వి.శ్రీనివాసరావు ఉపన్యసించెదరు. నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉద యం 10:30 గంటలకు స్థలం. వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి నందు జరు గును. పై కార్యక్రమాన్ని మేధావులు, సానుభూతిపరులు కార్మికులు, అభి మానులు అందరూ పాల్గొని జయప్ర దం చేయాలని పిలు పునివ్వడం జరి గింది. ఈ కార్య క్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమా ర్, సి. ఐ.టి యు.పట్టణ కార్యదర్శి బి.వి.రమణయ్య,మున్సిపల్ యూని యన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా. కోటేశ్వరరా వు,వడ్డిపల్లి చెంగ య్య, కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శు లు, అడపాల ప్రసాద్ ఏంబేటి చంద్ర య్య, యేకుల.రమణయ్య, సీ నియ ర్ నాయకులు గండికోట మధు, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ర్యాపిడో ప్రైవేట్ సంస్థ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

డిటిసి కు వినతిపత్రం

అందించిన అనంత ఆల్ ఆటో ట్రేడ్ యూనియన్స్.



)బుధవారం నగరంలో ఉన్న ఆటో ట్రేడ్ యూనియన్స్ నాయకులు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కలిసి నగరంలో ర్యాపిడో ప్రైవేటు సంస్థ ద్వారా ఆటో కార్మికులు నగరం లో రోజు రోజుకి చాలా నష్టపోతున్నారని, ముఖ్యంగా వైట్ బోర్డు అర్హత కలిగిన టూవీలర్లుకి ప్రయాణికులు తోలే అనుమతి ఏ విధంగా ఇచ్చారో తెలపాలని డిటిసి ని కోరారు. తక్షణమే ర్యాపిడో ప్రవేట్ సంస్థ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అనంతపురం నగరంలో ఉన్న ఆల్ ఆటో ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఉన్న ఆటో కార్మికులందరి ఐక్యత చేసి పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణ నాయక్, సహాయ కార్యదర్శి నరసింహులు, సిఐటియు భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ అజాం భాష, కార్యదర్శి ఎన్టీఆర్ సీనా, కోశాధికారి ఆదినారాయణ, మహిళా కన్వీనర్ స్వాతి, ఆఫీస్ బేరర్ బంగారు నాగరాజు, ఏఐఎఫ్ టీయూ ఆటో నగర కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి శీన పాల్గొన్నారు.

## కోసిగి కొత్త ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన మహబూబ్ భాష



కోసిగి,-కోసిగి మండలం కొత్త ఎంపిడిఓ గా మహబూబ్ భాష బుధవారంనాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. తుగ్గలి మండలంలో ఎ.ఓ గా విధులు నిర్వహిస్తూన మహబూబ్ బాషా ను జిల్లా ఉన్నతాధికారులు పదోన్నతి పై కోసిగి ఎంపిడిఓ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.బాధ్యతలు చేపట్టిన వెంటనే, పంచాయత్ రాజ్ శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్, శాఖ వారితోను పంచాయతీ కార్యదర్శుల తోను సమావేశం నిర్వహించారు.

## విజయవాడ కనకదుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి.

కార్తీక పౌర్ణమి సందర్భంగా

దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు.



అనంతపురం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. టిడిపి నాయకులు, సన్నిహితులతో కలిసి ఆయన నేడు ఆలయానికి వెళ్లారు. అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శనం చేసుకుని కార్తీక దీపం వెలిగించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని, స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు

## కుప్పం పట్టణంలో రాజు కాల్వ పునర్నిర్మాణ భూమిపూజ



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఆ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా బుధవారం కుప్పం పట్టణంలోని 20వ వార్డు పరిధిలో రాజు కాల్వ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు సెల్వరాజు ఆధ్వర్యంలో, కమిషనర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిటిడి పాలకమండలి సభ్యుడు వైద్యం శాంతారామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు భూమిపూజ నిర్వహించి రాజు కాల్వ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం పట్టణంలో పాత డ్రెయినేజీ వ్యవస్థ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని, కాలువ నిర్మాణం పూర్తయిన తర్వాత వర్షాకాలంలో సమస్యలు తొలగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్‌కుమార్, మునిసిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, రెస్కో చైర్మన్ ప్రతాప్, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, గణపతి, ఎం ఆర్ సురేష్, వేలు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్, టిడిపి విస్తరణ విభాగ సభ్యుడు మంజునాథ్, తిరుపతి గంగమాంబ దేవస్థానం డైరెక్టర్ నరేష్, నాయకులు సతీష్, వెంకటరమణ (నాను), ఆర్ ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కళా జాత అవగాహన కార్యక్రమం.



:-జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, అల్లూరి సీతారామరాజు జిల్లా వారి ఆధ్వర్యంలో చింతపల్లి వారపు సంతలో మాదక ద్రవ్యాలు (గంజాయి) నిర్మూలన, బాల్య వివాహాలు నిర్మూలన, టీనేజ్ ప్రెగ్నెన్సీ, డ్రాప్ ఔట్స్ పై కళా జాత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాజాత రూపంలో గంజాయి, బాల్య



వివాహాలు వలన కలిగే అనర్థాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ, డ్రాప్ ఔట్స్ గురించి పాటలు, ఆటలు రూపంలో చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చింతపల్లి ఎ. ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువును అశ్రద్ధ చేయకుండా చదువుకోవాలని విద్యార్థి దశలో గంజాయి వంటి చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలని, బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు, బాలలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు సహాయం కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్.1098 ను ఉపయోగించి వారిని కాపాడుటకు కృషి చేయాలి అని వివరించారు. ఇతర బాలల చట్టాల గురించి జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది డ్రాప్ అవుట్స్ టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సిబ్బంది,జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది శేఖర్,అశోక్,గనేశ్వరి,శాంతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయ భారతి , గౌరీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, వి ఎస్ ఆర్ రూరల్ మీడియా కళా జాతర టీం ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం



కోసిగి ఉరుకుంద రోడ్డులో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిర 10 వార్షికోత్సవం బుధవారంనాడు సాయి ఋత్విక్ గట్టు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .అలాగే కార్తీకపౌర్ణమి సందర్భంగా భగవాన్ శ్రీ షిరిడి సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సాయి బాబా పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి బాబా చిత్రపటాన్ని పల్లకిలో అశేష భక్త జనుల మధ్య మందిర నిర్వాహకులు సాయి ఋత్విక్ గట్టు రమేష్ ఆధ్వర్యంలో కోసిగి పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. అలాగే బాబా వారికి కాగడ హారతి, సుప్రభాతం, అభిషేకములు, ఉచిత సామూహిక సాయి సత్య వ్రతములు, విరాట్ సాయి స్తోత్రం, బాబా వారికి నిత్యా ప్రార్థన పఠనం నిర్వహించారు అలాగేసాయిబాబా వారికి చందనోత్సవం, మద్యాహ్న హారతి, ని జరిపించారు, సాయి సేవక్ పాండురంగ, ఆదోని వారిచే బాబావారి భజన పాటలు , మరియు వివిధ ప్రాంతముల నుండి వచ్చిన గురుదేవుల వద్ద దీక్ష తీసుకున్న సాయి సేవక్ ల చే పూజ్య గురుదేవులు,అంబల శాంభ శివరావు రచించిన అమ్ముల షిరిడి సాయి తత్వ భోదమృతం, పుస్తకముల నుండి సత్సంగ ప్రసంగములు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక వనభోజనాలు ఉసిరి చెట్టు కింద జరపడంతో పాటు సాయంత్రం సాయం సంధ్య హారతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా వందలాది దీపాలు వెలుగించారు .ఇందులో భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ కె శ్రీనివాస్ అధ్యక్షతన కొమ్ముగూడెంలో గ్రామసభ..



పోలవరం,పోలవరం మండలం వింజరం పంచాయతీ కొమ్ముగూడెంలో పోలవరం డిప్యూటీ తహసిల్దార్ కె శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఇంటి స్థలం, ఇల్లు లేనివారికి సెంటున్నార ఇంటి స్థలం మంజూరైన లబ్ధిదారులతో డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఇంటి స్థలం మంజూరైన వారిలో ఎవరైనా మరణించి ఉన్నారా, ఆ స్థలం నిరాకరించే వారు ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. మరణించిన వారు కానీ నిరాకరించిన వారు కానీ ఎవరూ లేరని ఇంటి స్థలం మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకుంటామని గ్రామ సభలో లబ్ధిదారులు తీర్మానించారు. అయితే ఇల్లు మంజూరు చేసి కరెంట్, వాటర్ సదుపాయం కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. అదేవిధంగా ప్రగడపల్లిలోనూ ఇంటి స్థలం మంజూరైన లబ్ధిదారులకు గ్రామసభ నిర్వహించగా తమకు కేటాయించిన ఇంటి స్థలం గ్రామం కు దూరంగా ఉందని ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకోలేమని గ్రామానికి దగ్గరగా అనుకూలంగా ఉన్న చోట ఇంటి స్థలాలు కేటాయించాలని అధికారులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వింజరం చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాయం వెంకట సాయి, వీఆర్వో బి సింగన్న దొర, నూనెం గంగారత్నం, ఆలపాటి సతీష్, పాయం రాంబాబు, సున్నం ప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఇన్నర్ వీల్ , ఆంధ్ర మహిళ మండలి ఆధ్వర్యం లో 37 మంది దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీ




తిరుపతి జి ల్లా స్థానిక త్యాగరాజావీది లో ని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దే వస్థానములో రెడ్ సంస్థ ఆద్వ ర్యంలో ఇన్నర్ వీల్ , ఆంద్ర మ హిళా మండలి వారి సహకా రంతో 37 మంది పేద వికలాం గులకు నిత్యావసర వస్తువు లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతి థిగా డా రోహినమ్మ విచ్చేశా రు దాతలుగా స్వర్ణమ్మ - పర మేశ్వరమ్మ రూ 5000/- అంద జేశారు . ఇంకా,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి. మాధురి, కా ర్యదర్శి ఎస్. లక్ష్మీ,పవిత్ర , ఇం కా రెడ్ సంస్థ సభ్యులు పాల్గొ న్నారు.

# కూటమి ప్రభుత్వ కుయుక్తులను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్తాం.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ తలపెట్టిన కోటి సంతకాల సేకరణను పూర్తి చేసి గవర్నర్ కు నివేదిస్తాం.

వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసన సభ్యుడు విశ్వేశ్వర రాజు.



అల్లూరి జిల్లా- కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే అన్ని రకాల అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక



మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో బుధవారం వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో కలసి వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి నిర్వహిస్తున్న కోటి సంతకాలు సేకరణ ప్రజా ఉద్యమ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.కోటి సంతకాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వేశ్వర రాజు కోటి సంతకాల సేకరణలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు మంచి చెయ్యడం కోసం ఒక మంచి లక్ష్యంతో వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలలలో పేదవారికి అవకాశం లేకుండా కళాశాలలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ వ్యక్తులకు మేలు చేసే ఆలోచన చేయడం దురదృష్టకరమన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, విజనరీ గల ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలలో పేదవానికి చోటు లేకుండా కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందన్నారు. వైద్య కళాశాల ఉన్న ప్రైవేటుపరం చేసి కార్పోరేట్ వ్యక్తులకు అవకాశాలు కల్పించే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ చేసి గవర్నర్ కు అందజేసే కార్యక్రమాన్ని వైసీపీ చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా నేడు చింతపల్లి గ్రామంలో మండలంలోని 17 పంచాయతీల ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానంపై ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలిపి సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ గోపీనాయిక శారద, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దూరియ పుష్పలత , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బూసరి క్రిష్ణరావు, ఏ ఎం సి మాజీ చైర్ పర్సన్ జల్లి హలియారాణి, స్థానిక ఎంపీటీసీ లు దాసరి దారలక్ష్మి, చింతడ జయలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు వనగల బెన్నిబాబు, పి బెన్నా స్వామి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లోచలి ప్రసాద్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు కొర్ర రఘునాథ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిందాడ అప్పారావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సందక తాతారావు, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు లకే సాగర్, ఎంపీటీసీలు బచ్చలి మచ్చుమ్మ, కొర్ర సూరిబాబు, గెమ్మెల సోనీ, లువ్వాబు మీనా కుమారి, తాంబేలి మోహన్ రావు, జర్త రూతు, మఠం రాజులమ్మ, పొట్టిక లోవరాజు, వనుము పద్మ, రావుల నాగమణి,సర్పంచులు కొర్రా రమేష్ నాయుడు, వైస్ సర్పంచ్ ఆగురు కోటేశ్వరరావు, సలిమితి లక్ష్మయ్య, గెమ్మెలి లలిత, పాంగి లక్ష్మి, సమిడి గోపాల్, కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి, వనగల సోమరత్నం, వనుము రమణమ్మ, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, కవెర్ల రామారావు, మూత శ్రీను. కిట్లంగి కృష్ణ, వేములపూడి పరమేశ్వరరావు, సుంద్రు చిన్నబ్బాయి, కోరాబు కరుణానిధి, గెమ్మెల సింహాచలం, అరడ గంగన్న దొర, లోచల రాజారావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం సంధ్యారాణి, రావుల నూకరాజు, బోండా సింహాచలం అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రామలింగం చొరవతో వెలిగిన వీధి దీపాలు



కుప్పం,/ కుప్పంలోని బాలికల బోర్డింగ్ హాల్ నుండి హాస్టల్ వరకు రహదారి వెంట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందనీ సామాజిక కార్యకర్త రామలింగం తెలిపారు. దీంతో రాత్రి సమయంలో విద్యార్థినులు భద్రంగా, సౌకర్యవంతంగా నడిచే అవకాశం కలిగిందనీ ఆయన పేర్కొన్నారు. మన విద్యార్థినుల భద్రత, ఆత్మవిశ్వాసం, మనశ్శాంతి కోసం ఈ చిన్న ప్రయత్నం చేయగలగడం జరిగిందని, నిజంగా ఎంతో ఆనందం కలిగించిందని రామలింగం తెలిపారు.

## తుగ్గలి మండల కమిటీ అధ్యక్షులుగా తిరుపాల్ నాయుడు.. జనరల్ సెక్రెటరీగా ప్రసన్న లక్ష్మి. ఆర్గనైజర్ సెక్రటరీగా యడవలి తిమ్మప్ప..

తుగ్గలి టిడిపి మండల కమిటీ అధ్యక్షులుగా తిరుపాల్ నాయుడు, మండల జనరల్ సెక్రెటరీగా ప్రసన్న




లక్ష్మి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా యడవల తిమ్మప్ప తో పాటు మరి కొంతమందిని పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు కమిటీని ఏక్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా వెంకటరాముడు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా య డవల తిమ్మప్ప, మరెన్న, సోమశేఖర్, మండల సెక్రెటరీగా లక్ష్మీ నాయక్, రంగారెడ్డి, కోశాధికారిగా శేఖర్ లను పార్టీ అధిష్టానము ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొ దిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ఎస్ ప్రతాప్ యాదవ్, మారెళ్ళ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి నాగరాజు చేతుల మీదుగా మత్స్యకారులకు నిత్యవసర సరుకులు అందజేత..




తుఫాన్ ప్రభావంతో జీవనాధారం కోల్పోయినమత్స్యకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన నిత్యవసర సరుకులను తహసిల్దార్ సాయి రాజు ఆదేశాలతోపోలవరం మండలం బెస్తవిది రేషన్ షాప్ వద్దటిడిపి పోలవరం మండలం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఒక్కో కుటుంబానికి 50 కేజీలు బియ్యం, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిపాయలు ,కేజీ బంగాళదుంపలు అందజేసినట్లు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కిల్లి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కాకర్ల శివ కుమారి ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కిల్లి నాగరాజు,మత్స్యకారులు పాల్గొన్నారు.

## పోలీస్ కొలువులు సాధించిన పోలీస్ అభ్యర్థులకు ఘన సన్మానం



రాష్ట్రంలో అక్షరాస్యత లో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కోసిగి మండలంలో పుట్టి భారీ ఎత్తున ఒకే సారి 16 మంది పోలీస్ ఉద్యోగాలు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో కోసిగి మండలం పేరు ప్రతిష్టలను చాటి చెప్పిన నూతన పోలీస్ ఉద్యోగులందరికి అభినందనలు తెలుపుతూ కోసిగి సిఐ కార్యాలయం ఆవరణంలో బుధవారం నాడు సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒక్కొకరిని అభినందిస్తూ శాలువాలతో కప్పి పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన కోసిగి మండలంలో ఒకే సారి 16 మంది పోలీస్ ఉద్యోగాలు సాధించడం హర్షించదగ్గ విషయమని అలాగే ఎంతో కి ఆదర్శమని వారు అన్నారు. కోసిగి మండలంలో పోలీస్ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగస్తులను స్ఫూర్తిగా తీసుకుని చాలా మంది పోలీస్ ఉద్యోగాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. పుట్టిన ఊరు ను మరువకుండా పుట్టిన ఊరు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని, ఉద్యోగ జీవితంలో ఇంకా ఎన్నో పదోన్నతులు పొందుతూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటూ పుట్టిన ఊరిని మరచిపోకుండా ఎంతో మంది విద్యావంతులు ఉద్యోగాలు సాధించే విధంగా ప్రోత్సాహిస్తూ వారికి చేయూత నందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలువాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న విద్యావంతులైన మహిళలను కూడా ప్రోత్సహించాలన్నారు. ఇందులో ట్రైనింగ్ ఎస్సై ఈశ్వర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగపల్లెపై దాడి దళిత సంఘాల ఆగ్రహం



-చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలోని దళిత రైతులు కట్లం యేసుదాసు,కట్లం యేసేబు మరియు వారి బంధువులపై అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు వనిపెంట శ్రీనివాసరెడ్డి,గోపిరెడ్డి బాల ఓబులు మరియు వారి అనుచరులు దాదాపు 30 మంది కర్రలతో గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేసి మరో చుండూరు కారంచేడు మారణ హోమం సృష్టించిన వారిపై,హత్యయత్నంచట్టం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కి పంపించాలని యర్రగొండపాలెం జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ర్యాలీ ఏర్పాటు చేశారు. అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొనియడల రాష్ట్రంలోని దళితులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "స్వతంత్ర



భారతదేశంలో ఇలాంటి కుల ఆధారిత దాడులు సిగ్గుచేటు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సింగా ప్రసాద్ డిమాండ్ చేశారు. బాధితులైన బండ్లమూడి దళిత రైతులతో జేఏసీ నాయకులు సింగ ప్రసాద్ మాట్లాడి వారికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో, రాజరత్నం, తిరుమలయ్య, అబ్రహాము, నాసర్ బాబు, వెంకటయ్య, కొండయ్య,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం ఓటు వేయండి : తేజస్వియాదవ్



నవాడా (బీహార్) : బీహార్‌లో రేపు మొదటి దశ పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా ఆర్‌జెడికి మద్దతుగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రచారం చేశారు. బుధవారం బీహార్‌లోని నవాడాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'బీహార్ ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనాలి. మీ ఓటు ఉదోగ్యాల కోసం వేయాలి. కొత్త తరం తేజస్వికి మద్దతు ఇవ్వాలి అని ప్రజలను కోరారు. బిజెపి తరపున ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. యోగి చెప్పినవి నమ్మకండి అని అఖిలేష్ ప్రజలకు సూచించారు. యోగిని నమ్మవద్దు.. ఆయన యోగిగా ఉన్నప్పటికీ అన్ని అబద్దాలే చెబుతారు. ఒక శాతంగా ఉన్న సంపద ఇప్పుడు 62 శాతానికి పెరిగింది. రైతులకు డబ్బులు చెల్లించలేని, యువతకు ఉద్యోగాలు కల్పించలేని వారు ఓటు అడిగేందుకు ఇక్కడిక వస్తారా? అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. వారు యుపిలో ఓడిపోయారు. యుపి ప్రజలు వారిని తిరస్కరించారు. మొదట అవధ్‌లో ఓడిపోయారు. ఇప్పుడు బీహార్‌లోని మగధ్‌లో కూడా ఓడిపోతారు. ఉపాధి, యువత సాధికారతలో సానుకూల పరివర్తన కోసం తేజస్వియాదవ్‌కు మద్దతు ఇవ్వాలని అఖిలేష్ యాదవ్ ఓటర్లను కోరారు.

## 2024 హర్యానా ఎన్నికల్లో ఓటు చోరీకి పాల్పడిన బిజెపి




న్యూఢిల్లీ : 2024 హర్యానా ఎన్నికల్లో బిజెపి ఓటు చోరీకి పాల్పడిందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. 2024లో జరిగిన హర్యానా ఎన్నికల్లో 5.21 లక్షల నకిలీ ఓట్లున్నాయి. కేవలం నకిలీ ఓట్లతోనే బిజెపి విజయం సాధించిందని రాహుల్ ఆరోపించారు. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'ఓట్ల చోరీ కేవలం నియోజకవర్గ స్థాయిలోనే కాదు.. రాష్ట్రం, జాతీయ స్థాయిల్లోనూ జరుగుతోంది' అని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అలాగే వేలాది మంది ప్రజలు ఉత్తరప్రదేశ్, హర్యానా రెండు రాష్ట్రాలోనూ ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఒక ఓటరు రెండు బూత్‌లలో 223 సార్లు ఓటు వేసినట్లు ఫొటో కనిపిస్తుంది. దీన్నిబట్టే తెలుస్తుంది ఈ రెండు రాష్ట్రాల్లో వేలాదిమంది నకిలీ ఓట్లు ఉన్నాయని స్పష్టమవుతుంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు బిజెపితో కుమ్మక్కయ్యారు. వీరందరూ మోడీ భాగస్వామ్యంలో ఉన్నారు అని రాహుల్ అన్నారు. హర్యానాలో కాంగ్రెస్ ఘోర పరాజయానికి బిజెపి 'ఆపరేషన్ సర్కార్ చోరీ'ని ప్రారంభించడమే కారణం. ఎన్నికల సంఘం న్యాయంగా ఎన్నికలు జరగాలని కోరుకోవడం లేదు. బిజెపి చేస్తున్న దానికి ఇది స్పష్టమైన రుజువు. నకిలీ ఓట్ల కోసం సిసిటివి ఫుటేజీలను కూడా నాశనం చేస్తున్నారు. దీనికి ఎన్నికల అధికారులు మద్దతు ఇస్తున్నారు. హర్యానాలో ఒకే ఫొటో ఉన్న ఓటరు 1,24,177 మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ నకిలీ ఓట్లను ఎందుకు తొలగించడం లేదు? ఎందుకంటే నకిలీ ఓట్లను తొలగిస్తే.. నిష్పాక్షిమైన ఓటింగ్ జరుగుతుంది. అలాంటి ఎన్నికలను ఇసి కోరుకోదు. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలుస్తుందని ఐదు టాప్ ఎగ్జిట్ పోల్స్ కూడా వెల్లడించాయి. ఆశ్చర్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారుచేస్తూ.. ఫలితాలు పోస్టల్ ఓట్లు ఫలితాల కంటే భిన్నంగా ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్స్ కాంగ్రెస్ 73, బిజెపి 17 సీట్లు గెలుచుకుంటుందని తెలిపాయి అని రాహుల్ అన్నారు.

## ట్రంప్‌కు ఎదురు దెబ్బ .. డెమోక్రాట్లదే విజయం



వాషింగ్టన్ : అమెరికాలో వర్జీనియా, న్యూజెర్సీ, న్యూయార్క్, కాలిఫోర్నియాలలో జరిగిన మేయర్, గవర్నర్ ఎన్నికల్లో డెమోక్రాట్లే విజయం సాధించారు. ఈ విజయం ట్రంప్‌కు పెద్ద ఎదురుదెబ్బ. కేవలం సంత్సర కాలానికే అమెరికా పౌరులు ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తున్నారని ఈ ఎన్నికల్లో తెలిసిపోయింది. అమెరికాలో అతిపెద్ద నగరమైన న్యూయార్క్ మేయర్ ఎన్నికలో డెమోక్రటిక్ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ ఘన విజయం సాధించారు. ఈయన బహిరంగంగా తాను సోషలిస్టునని చెప్పుకున్నారు. మేయర్‌గా ఎన్నికైన మమ్దానీ విజయ గర్వంతో భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ ప్రసంగం ట్రిస్ట్ విత్ డెస్టినీని ప్రస్తావించారు. నవశకం వైపు అడుగువేసినప్పుడు. ఒక శకం ముగిసినప్పుడు.. సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి నుంచి గళం వినిపించినప్పుడు.. చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి అని అన్నారు. వర్జీనియా గవర్నర్ ఎన్నికల్లో డెమోక్రాట్ అభ్యర్థి అబిగైల స్పాన్‌బెర్గర్ రిపబ్లికన్ గవర్నర్ గ్లెన్ యంగ్‌కిన్‌ను ఓడించారు. అలాగే వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ ఘజాలా హష్మీ తన ప్రత్యర్థి రిపబ్లికన్ జాన్ రీడ్‌ను ఓడించారు. గవర్నర్ పదవిలో ముస్లిం మహిళ ఎన్నిక కావడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

న్యూజెర్సీ : న్యూజెర్సీ గవర్నర్ ఎన్నికకు డెమోక్రాట్ అభ్యర్థి మికీ షెర్రిల్.. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాక్ సియాటరెల్లిని భారీ తేడాతో ఓడించారు. న్యూజెర్సీ గవర్నర్‌గా ఎన్నికైన రెండవ మహిళ ఈమెనే.

అలాగే కాలిఫోర్నియా, టెక్సాస్, ఓహియో, మిస్సోరా రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి డెమోక్రాట్లు పాలిత రాష్ట్రాలే. మొత్తంగా ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులను డెమోక్రటిక్ అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడించారు.

## టివికె పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్



చెన్నై : తమిళిగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజరు పేరును ప్రకటించారు. బుధవారం ఉదయం చెన్నైలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన స్పెషల్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు తీర్మానం కూడా చేశారు. కాగా, 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తమిళనాడు స్థాపించిన టివికె పార్టీ కూడా బరిలో దిగనుంది. ఈ ఎన్నికల దృష్ట్యానే ముందుగానే ఆ పార్టీ సిఎం అభ్యర్థిగా విజరుని ప్రకటించారు. ఇప్పటివరకు డిఎంకె, అన్నాడిఎంకెలు మధ్యే పోటీ జరుగుతూ వస్తోంది. ఈ పార్టీలతో టివికె ఈ ఎన్నికల్లో తలపడనుంది.

# సోయగాల చెంత..వనసమారాధనలు జరుపుకొందాం

## రా రమ్మని..! ఆహ్వానం పలుకుతున్న పార్కులు, పర్యాటక ప్రాంతాలు

కార్తీక సోయగం నగరపు హృదయాన్ని తాకగా, విశాఖ అందాలు ఇప్పుడు పచ్చని వనసమారాధనలకు ముస్తాబయ్యాయి. సముద్రపు గాలి పలకరింపు.. కొండల నడుమ ప్రకృతి ఆలింగనం.. దశాబ్దాలుగా మనకు పరిచయమైన కైలాసగిరి నుంచి కంబాలకొండ.. ముడసర్లోవ నుంచి తెన్నేటి తీరం వరకూ.. ప్రతి పార్కు ఈ మాసంలో ఆనందాల వేదికగా మారింది. రుచికరమైన వనబోజనాలు, పిల్లల కేరింతలు, ప్రకృతి సోయగాల నడుమ సేదదీరాలనుకునే నగరవాసుల కోసం.. ఈ పర్యాటక ప్రాంతాలు ఆహ్వానం పలుకుతున్నాయి. వాటి ప్రవేశ రుసుములు, చేరుకునే మార్గాలు, అక్కడ దాగున్న ప్రత్యేక ఆకర్షణల వివరాలను తెలుసుకుందాం. కార్తీక మాసం ప్రారంభం కావడంతో విశాఖ నగర వాసులు వన భోజనాలకు సిద్ధమవుతున్నారు. నగరంలో ముఖ్యంగా తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు పర్యాటక ప్రాంతాలు పిక్నిక్ స్పాట్‌లుగా ఆకర్షిస్తున్నాయి. దశాబ్దాలుగా ప్రసిద్ధి చెందిన కైలాసగిరి, ముడసర్లోవ పార్కు, తెన్నేటి పార్కు, వుడా పార్కు, శివాజీ పార్కు, కంబాలకొండ ఎకో టూరిజం పార్కు, ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కు వంటి ప్రదేశాలు కార్తీక మాసంలో సందర్శకులతో నిత్యం కళకళలాడుతుంటాయి. ఈ స్పాట్‌లలో పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు సమావేశాలు నిర్వహించుకోడానికి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

### కైలాసగిరి

### శివపార్వతుల కొలువులో సముద్రపు గాలిసొగసు

నగర పర్యాటక ప్రాంతాలలో కైలాసగిరి ఆణిముత్యంగా నిలిచింది. సముద్ర తీరంలో ఎత్తయిన కొండపై వీఎంఆర్‌డీఏ ఏర్పాటు చేసిన ఈ పార్కు దశాబ్దాలుగా సందర్శకులను ఆకర్షిస్తోంది. కార్తీక మాసంలో ఎక్కువ మంది సందర్శించే ఇక్కడ ప్రశాంత వాతావరణం, సముద్రపు గాలులు ప్రత్యేకం. ఇక్కడ ఉన్న శివపార్వతుల విగ్రహాలు, తెలుగు మ్యూజియం, కొత్తగా ఏర్పాటు చేసిన 3డీ, 9డీ పిక్చర్ హాల్, సర్క్యూట్ ట్రైన్ ప్రధాన ఆకర్షణలు.



వన భోజనాలకు విశాలమైన మైదాన ప్రాంతాలు అందుబాటులో ఉన్నాయి. కైలాసగిరికి రోడ్డు మార్గం, మెట్ల మార్గం ద్వారా చేరుకోవచ్చు. అప్పూఘర్, హనుమంతవాక వద్ద మెట్లు మార్గాలున్నాయి. ఆ మార్గం ద్వారా వెళ్లడానికి రూ.5 రుసుం చెల్లించాలి. కైలాసగిరి కూడలి నుంచి రోడ్డు మార్గం ద్వారా కార్లు, బస్‌లు, ద్విచక్రవాహనాలు ద్వారా కొండపైకి చేరుకోవచ్చు. దీంతో పాటు అప్పూఘర్ వద్ద ప్రైవేట్ ఆధ్వర్యంలో నిర్వహించే రోప్‌వే కూడా అందుబాటులో ఉంది.

### ముడసర్లోవ పార్కు

### పచ్చని కొండల మధ్య పల్లెటూరి పలకరింపు

ముడసర్లోవ పార్కు ఆరిలోవ ప్రాంతంలో బీఆర్‌టీఎస్‌ను ఆనుకొని, పచ్చని కొండల మధ్య ముడసర్లోవ రిజర్వాయరు పక్కన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంది. సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కులో సామూహిక వనబోజనాలు చేసుకోవడానికి విశాలమైన మైదాన ప్రాంతాలు అందుబాటులో ఉన్నాయి. బ్రిటిష్ కాలం నాటి చరిత్ర ఉన్న ఈ పార్కును జీవీఎంసీ నిర్వహిస్తోంది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పార్కులో ప్రవేశ రుసుము పెద్దలకు రూ. 10, 12 ఏళ్ల లోపు పిల్లలకు ఉచితం.

### కంబాల కొండ

### పచ్చని కొండల మధ్య ట్రెక్కింగ్ వినోదం

జూ పార్కు ఎదురుగా, జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కంబాలకొండ ఎకో టూరిజం పార్కు మరో ముఖ్యమైన పిక్నిక్ స్పాట్. ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ 265 ఎకరాల విస్తీర్ణంలో గల సహజసిద్ధమైన పార్కు చుట్టూ పచ్చని కొండలతో ఆహ్లాదాన్నిస్తుంది. విశాలమైన మైదానాల కారణంగా కార్తీక మాసంలో పలు యూనియన్లు, సంస్థలు, కుటుంబాలు వనబోనాలు చేసుకోవడానికి ఇది చాలా అనుకూలం. ఇక్కడ ట్రెక్కింగ్ (2, 3, 5 కి.మీ.), పిల్లల ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయి. ఈ పార్కులో ప్రవేశానికి పెద్దలకు రూ. 50, పిల్లలకు రూ. 20 చెల్లించాలి. కారుతో లోపలకు వెళ్లడానికి రూ. 1000 రుసుము ఉంటుంది. మధురవాడ వైపు వెళ్లే సిటీ బస్సులు, ఆటోల ద్వారా ఇక్కడికి చేరుకోవచ్చు.

### జూ పార్కు

### వన్యప్రాణుల వింత ప్రపంచం

ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారిని ఆనుకొని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కు ఉంది. ఇది సహజ సిద్ధమైన వాతావరణంలో అనేక వన్యప్రాణులు, పక్షులతో సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఇక్కడ పెద్ద పులులు, సింహాలు, ఏనుగులు, జిరాఫీలతో పాటు అనేక పక్షులు కనువిందు చేస్తాయి. ఈ పార్కులో పిల్లలు ఆడుకోవడానికి మైదాన ప్రాంతాలు ఉన్నాయి. వన్యప్రాణులను చూసేందుకు జూ లోపల బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. వీటికి పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 30 టికెట్ చెల్లించాలి. జూ ప్రవేశ రుసుము పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 30గా నిర్ణయించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 25, 222 నంబర్ సిటీ బస్సుల్లో లేదా ఆటోల్లో ఇక్కడికి చేరుకోవచ్చు.

# దూసుకొస్తున్న త్రీఐ-అట్లాస్!

**1ఐ-ఔముమువా ఊహా చిత్రం.**
**త్రీఐ-అట్లాస్ కూడా ఇలాగే ఉంటుంది.**
**ఐదు కిలోమీటర్ల పొడవు**
**ఇతర తోకచుక్కలకు భిన్నమైన మార్గం**
**గ్రహాంతర వాసుల నౌక?**
**శాస్త్రవేత్తల్లో భిన్నాభిప్రాయాలు**
**ఎక్కడో ఖగోళ దూరాల నుంచి సూర్యుడివైపునకు దూసుకొస్తున్న 'త్రీఐ-అట్లాస్'!**
**ఏమిటిది? గ్రహాంతర వాసులకు దీనికి సంబంధం ఏమిటి? చూసేయండి...**




అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) నాలుగు నెలల క్రితం ఓ అద్భుతమైన ఆవిష్కరణ చేసింది. చిలీలోని అట్లాస్ అబ్జర్వేటరీ (వేధశాల) సుదూర విశ్వం నుంచి ఓ భారీ ఆకారం చాలా వేగంగా ప్రయాణిస్తూండటాన్ని గుర్తించింది. దానికి 'త్రీఐ-అట్లాస్' అని నామకరణం చేసింది. తోకచుక్కల్లాంటి ఖగోళ వస్తువులను గుర్తించడం నాసాకు కొత్త కాదు. గతంలోనూ '1ఐ-ఔముమువా', '2ఐ-బోరిసోవ్' అనే రెండు ఖగోళ వస్తువులను గుర్తించింది. అయితే వీటితో పోలిస్తే... త్రీఐ-అట్లాస్ వ్యవహారం కొంచెం తేడాగా ఉండటంతో శాస్త్రవేత్తల్లో ఆసక్తి పెరిగింది. మరిన్ని పరిశోధనలు చేపట్టారు. చాలా విషయాలు తెలిశాయి. మిస్టరీ మరింత పెరిగింది. గ్రహాంతర వాసుల నౌక ఏమో అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఎందుకంటే... త్రీఐ-అట్లాస్ ప్రయాణిస్తున్న కక్ష్యను బట్టి చూస్తే ఇది కచ్చితంగా సౌర కుటుంబం అవతల పుట్టినదని స్పష్టమైంది. సెకనుకు 61 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోంది ఇది. సూర్యుడికి అతి దగ్గరగా వచ్చినప్పుడు దీని వేగం మరింత పెరిగి సెకనుకు 68.3 కిలోమీటర్లకు చేరింది. గత నెల 29న సూర్యుడికి 20.4 కోట్ల కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లింది. త్రీఐ-అట్లాస్ చాలా ప్రత్యేకమైందని చెప్పేందుకు ఇవేవీ కారణం కాదు.. మంచు, దుమ్ము, రాళ్లతో తయారయ్యే తోకచుక్కల వెంబడి దుమ్ము, ధూళితో కూడిన ప్రాంతం కొంత ఉంటుంది. దీన్నే మనం తోక అంటూ ఉంటాం. సాధారణంగా అన్ని తోకచుక్కల తోక సూర్యుడికి వ్యతిరేక దిశలో కనిపిస్తాయి కానీ త్రీఐ-అట్లాస్ తో సూర్యుడి వైపు ఉండటం విశేషం. రాకెట్ లాంటిది ప్రయాణిస్తోందా? లేక ఇంజిన్ నుంచి వెలువడే పొగలాంటిదా? అని కొందరు శాస్త్రవేత్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### చిత్రం మధ్యలో ప్రకాశంతంగా కనిపిస్తున్నదే త్రీఐ-అట్లాస్

రెండో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. దీని స్పీడ్ పెరుగుతున్న తీరును గురుత్వాకర్షణ శక్తితో వివరించలేకపోవడం. ఆక్సిలరేటర్‌పై కాలు పెడితే వాహనం స్పీడు పెరిగినట్లుగా అన్నమాట. దీన్నిబట్టి త్రీఐ-అట్లాస్‌ను ఎవరో నడుపుతున్నారని అనిపిస్తోందని, సహజసిద్ధంగా ఇలా జరిగేందుకు అవకాశం లేదని నాసా గెలిలియో ప్రాజెక్టు అధ్యక్షుడు, ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త లియోబ్ చెబుతున్నారు. చివరగా... సుమారు ఐదు కిలోమీటర్ల పొడవున్న త్రీఐ-అట్లాస్‌లో కార్బన్ మోనాక్సైడ్, నీటి ఆవిరి చాల ఎక్కువగా ఉందని, సూర్యుడి నుంచి చాలా దూరంగా ఉన్నా.. బాగా వెలిగిపోతోందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సాధారణ తోకచుక్కల కంటే భిన్నం ఈ రెండు లక్షణాలు. అంతేకాదు... ఇది సౌర కుటుంబం కంటే పాతది కావచ్చునని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

### గ్రహాంతర వాసులదేనా?

త్రీఐ-అట్లాస్ గ్రహాంతర వాసుల అంతరిక్ష నౌక అయ్యేందుకు అవకాశాలు ఎక్కువని అవి లోయెబ్ అంటున్నారు లోయెబ్ స్కేల్‌లో తాను త్రీఐ-అట్లాస్‌కు 'నాలుగు' మార్కులు వేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్రహాంతర వాసులపై మరోసారి చర్చ మొదలైంది. త్రీఐ-అట్లాస్ వింత ప్రవర్తన, తయారైన తీరులను బట్టి ఇది మానవాతీత టెక్నాలజీ ఆవిష్కరణగానే చూడాలని కొందరు వాదిస్తూంటే.. మరికొందరు ఇలాంటి ఆకారాలు ఖగోళం మీద సహజమేనని వాదిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రహ వ్యవస్థలు ఎలా ఏర్పడతాయో.. జీవం ఆవిర్భావానికి అవసరమైన కీలక మూలకలు విశ్వం మొత్తమ్మీద ఎలా వ్యాపించి ఉన్నాయో తెలుసుకునేందుకు.. గ్రహాలను దాటి ప్రయాణించడమెలా అన్న ప్రశ్నకు ఈ త్రీఐ-అట్లాస్ కొన్ని సమాధానాలు ఇవ్వవచ్చునని శాస్త్రవేత్తల అంచనా... త్రీఐ-అట్లాస్‌ను మీరూ చూడాలనుకుంటున్నారా..??? కనీసం ఎనిమిది అంగుళాల టెలిస్కోపు ద్వారా ఈ నెల మధ్య నుంచి ఆఖరు వరకూ తెల్లవారుఝామున తూర్పు దిక్కులో మిలమిల మెరుస్తూ కనిపిస్తుంది. ఆలస్యం చేయకుండా చూసేయండి!

# యువజన గొంతుక డివైఎఫ్ఐ




భారత స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితో భగత్‌సింగ్ లాంటి వీరుల ఆశయ వారసత్వంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆవిర్భవించింది. 1980లో పంజాబ్‌లోని లూథియానాలో నవంబర్ 1,2,3 తేదీల్లో జరిగిన సమావేశాల్లో మహాసభలను నిర్వహించుకుని 3న అన్ని రాష్ట్రాల యువజన సంఘాలను ఇముడ్చుకొని విస్తృత సంఘంగా ఏర్పడింది. పదిహేను లక్షల యువత సభ్యత్వంతో ప్రారంభమైన సంఘం ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇప్పుడు కోటి యువజనుల సభ్యత్వంతో సాగుతోంది. ఎక్కడైతే సంఘం పురుడుపోసుకుందో అక్కడే పంజాబ్‌లో నేడు పన్నెండవ మహాసభలను జరుపుకుంటోంది. "అందరికి విద్య -అందరికి ఉపాధి' అనే నినాదంతో అన్ని రాష్ట్రాల్లో అనేక పోరాటాలు నిర్వహించింది. ప్రజాస్వామ్య హక్కులకై నిలబడి హక్కులడిగితే రావు పోరాడి సాధించాలని యువతను చైతన్యం చేస్తోది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్యతో పాటు కార్మికులు కర్షకులు చేస్తున్న పోరాటాలకు మద్దతిస్తోంది. 45 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో దేశ సమైక్యతా, సమగ్రత కోసం ఎన్నో త్యాగాలు చేసింది. కశ్మీర్ సమగ్రత కోసం, పంజాబ్, అస్సాం విభజనవాదులను ,ఉగ్రవాదులను కూడా ఎదుర్కొంది. యువత ఉగ్రవాదం వైపు మరలకుండా శాయశక్తులా ప్రయత్నించింది. అనేకమంది యువకార్యకర్తలు హత్య గావింపబడ్డారు. ఆ క్రమంలోనే "మా దేహం ముక్కలైనా %-% దేశాన్ని ముక్కలు కానివ్వం" అనే నినాదం ఇచ్చింది.దేశ సమైక్యత కోసం పాటుపడుతోంది.మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరంతర పోరాటం చేస్తోంది. సామ్రాజ్యవాద దేశాల పెత్తనాన్ని, యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తోంది. ఒకవైపు యువజనుల హక్కుల కోసం పోరాటాలు చేస్తూనే మరోవైపు విస్తృతంగా సేవా కార్యక్రమాలు, రక్త దాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, శ్రమదానాలు నిర్వహిస్తోంది. మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికై క్రీడాపోటీలను నిర్వహిస్తూ వారిలో ఉత్తేజాన్ని నింపుతోంది. యూత్ ఫెస్ట్, కల్చరల్ ఫెస్ట్ లు పెట్టి యువతను ముందుకు నడిపిస్తోంది డివైఎఫ్ఐ. రాష్ట్రంలో అనేక పోరాటాలు చేసి యువతకు అండగా నిలబడి ఉద్యోగాలు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని , అవినీతి అంతం కావాలని ఉద్యమాలు నిర్వహించింది.సమాజంలో జరుగుతున్న అవినీతి ,అక్రమాలపై "అవినీతి అంతం -డివైఎఫ్ఐ పంతం "అని నినదిస్తూ పెద్దయెత్తున ఆందోళనలు మన రాష్ట్రంలో జరిగాయి. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలను ,ఆదర్శ వివాహాలను ప్రోత్సహించింది. కులదూరహంకార హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తూ కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికీ రక్షణ చట్టాలు చేయాలని ఉద్యమిస్తోంది. గ్రూప్స్,డిఏస్సీ, అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్లు వేయాలని నిరుద్యోగ యువతని సమీకరించి దశల వారి ఉద్యమాలను చేపట్టింది. ర్యాగింగ్‌ను వ్యతిరేకించినందుకు నల్గొండలో ఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.గూండాయిజాన్ని ఎదిరించినందుకు కుసుమ రఘునాథ్, రామ సురేందర్‌లు, జిల్లా రామస్వామి వరంగల్‌లో హత్యగావింపబడ్డారు.పేదల తరపున ఇండ్ల కోసం పోరాడినందుకు అంతయ్య ,రహీం మహబూబ్ నగర్‌లో, మహ్మదాపురం మారెల్లి కుమారస్వామి ప్రాణత్యాగాలు చేశారు. ఉమ్మడి రాష్ట్ర మూడవ మహాసభల ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా కాంగ్రెస్, బీజేపీ గుండాల చేతిలో రంగారెడ్డి జిల్లా వీరులు పాషా, నరహరి హత్యకు గురయ్యారు. నర్సింహులు గూడెం ముద్దుబిడ్డ బొంత శ్రీనివాస్‌రెడ్డిని పేద ప్రజల కోసం పనిచేస్తున్నందుకు కాంగ్రెస్ గుండాల చేతిలో హతమయ్యాడు. ఇలా అనేకమంది యువత సమస్యలపై పోరాడి ,వారి కోసం తమ ప్రాణాలను బలిచ్చారు. అమరవీరుల ఆశయాల సాధనకై ఉద్యమాలను బలోపేతం చేస్తూ ముందుకెళ్తోంది.

గ్రామాల్లో, బస్తీల్లో శ్రమ దానాలు చేస్తూ పరిశుభ్రతకు పాటుపడుతూ సమాజం పట్ల యువత బాధ్యతను గుర్తుచేస్తోంది డివైఎఫ్ఐ. పర్యావరణ పరిరక్షణకై నల్లమల అడవిలో యూరేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా 'సేవ్ నల్లమల' క్యాంపియన్ గల్లీ నుండి ఢిల్లీ దాకా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి విజయం సాధించింది. రాష్ట్రంలో మొక్కలు నాటి పర్యావరణ రక్షణకు తనవంతు ప్రయత్నం చేస్తోంది. 'వారసులకు ఆస్తులివ్వకపోయినా పరవాలేదు ఎలాగోలా బతికేస్తారు కానీ ఆక్సిజన్ ఇవ్వకపోతే బతకలేరు' అనే నినాదంతో నిరంతర ప్రకృతి పరిరక్షణకు యత్నిస్తుంది. చెడువ్యసనాల బారిన పడకుండా గంజాయి, డ్రగ్స్,మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్రలు, అవగహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహించి యువతను చైతన్యవంతం చేస్తోంది డివైఎఫ్ఐ. యువజనోద్యమ పోరాటాల సారథి డివైఎఫ్ఐ చేసే పోరాటాల్లో యువత భాగస్వాములవ్వాలి. అందరికి విద్యాఉపాధికై ఉద్యమించాలి.

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు.. ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..



పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్ల వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్ధకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?



మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.

**అల్లం..**

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది.



అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బోన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఉల్లిపాయలు..**

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

**వెల్లుల్లి, తేనె, పసుపు..**

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!

నేడు కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్–2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%–%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం–చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.




నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguide-news.com,contact:8977761499\